


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com





visit us @ http://epaper.suryaa.com

సోమవారం | 5 ఫిబ్రవరి 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 102

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - హేమంత ఋతువు, పుష్య మాసం బహుళ దశమి మ.12.43, జ్యేష్ఠ తె.3.58 వర్జ్యం ఉ.9.28 నుంచి 11.04 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం మ.12.37 నుంచి 1.23 వరకు తిరిగి మ.2.55 నుంచి 3.41 వరకు

# కాంగ్రెస్ తలదించుకోవాలి

● పవిత్ర స్థలాల ప్రాముఖ్యతను గుర్తించడంలో విఫలమైన నాటి ప్రభుత్వాలు ● గతాన్ని విస్మరించిన ఏ దేశం పురోగతి సాధించలేదు ● రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట ఆహ్వానాన్ని తిరస్కరిస్తారా? ● కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డ ప్రధాని మోడీ ● అసోంలో మొత్తం రూ.11,600 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



దేశానికి స్వాతంత్య్రం వచ్చిన తర్వాత దీర్ఘకాలంపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు భారత్లోని పవిత్ర స్థలాల ప్రాముఖ్యతను గుర్తించడంలో విఫలమయ్యాయని అర్థం చేసుకోలేదని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డారు. వారి నెలకొల్పిన సంస్కృతి గురించి వారే సిగ్గుతో తలదించుకునే ధోరణిని నెలకొల్పారని అన్నారు. అయోధ్యలో ఇటీవల జరిగిన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ఆహ్వానాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ తోసిపుచ్చడంతో బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దేశ సనాతన సంస్కృతిని వారు అవమానిస్తున్నారని కాషాయ నేతలు కాంగ్రెస్ అగ్రనేతల తీరును ఎండగట్టారు.




6లో

## తెలుగు రాష్ట్రాల్లో సభా

# సమరానికి సై

● ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బడ్జెట్ సమావేశాలు ● నేటి నుంచి అసెంబ్లీ వేదికగా పొలిటికల్ వార్ ● ఇప్పటివరకు బహిరంగ వేదికలపై పార్టీల విమర్శలు ● తమ తమ వ్యూహాలను రక్తి కట్టించనున్న అధికార విపక్షాలు ● తెలంగాణలో కాంగ్రెస్ సర్కారుకు తొలి బడ్జెట్ ● ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆఖరి బడ్జెట్

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సోమవారం నుంచి రాజకీయాలు మరో రూపును సంతరించుకోనున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏపీలో ఓటా న్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు కాగా, తెలంగాణలో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశలు జరగనున్నాయి. దీంతో ఇప్పటి వరకు బహిరంగ వేదికలపై.. విమర్శలు గుప్పించుకున్న ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలు.. అసెంబ్లీల వేదికగా తమ వాణి వినిపించనున్నాయి.




## మాస్కో భారత దౌత్య కార్యాలయంలో

# పాక్ గూఢచారి అరెస్ట్




6లో

● పాక్ గూఢచర్యానికి నియమించుకున్న పాక్ ● విదేశాంగ శాఖలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న సతేందర్ సివాల్‌ని గుర్తింపు

# చలిలో కార్చిచ్చు



6లో

● 46 మంది మృతి, వేలాది మందికి గాయాలు ● అధిక ఉష్ణోగ్రతల మూలంగా తలెత్తిన మంటలు ● మంటలతో జన జీవనం అతలాకుతలం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# సీట్ల సర్దుబాటు కొలిక్కి

● టిడిపి- జనసేన అధినేతల సుదీర్ఘ చర్చలు ● నియోకవర్గాల వారీగా బలాబలాలపై దృష్టి ● జనసేనకు 25 నుంచి 30 స్థానాలు కేటాయించే అవకాశం ● తాజా భేటీలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం

వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మధ్యాహ్నం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో దాదాపు 3 గంటల పాటు ఈ అంశంపై చర్చించారు. సీట్ల సర్దుబాటుపై ఈ భేటీలో దాదాపు పూర్తి స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనసేనకు ఎన్ని సీట్లు కేటాయించాలి.?, ఏయే నియోజకవర్గాలకు సంబంధించి ఎవరికి గెలుపు అవకాశాలు ఉన్నాయన్న సర్వేల ఆధారంగానే తుది కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది.



2లో

# తేల్చుకుందాం రండి

● టార్గెట్ కేసీఆర్ ● ప్రాజెక్టులపై తాడోపేడో ● తెలంగాణను ముంచిన కేసీఆర్ ● ఆంధ్రప్రదేశ్‌కు లొంగిపోయిన బీఆర్ఎస్ సర్కార్ ● చేసిన పాపాలను కప్పిపుచ్చుకునే యత్నం ● అసెంబ్లీ సమావేశాల్లో నీటి వాటాలపై మాట్లాడుదాం ● కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



3లో

మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. ప్రాజెక్టులపై శాసనసభ, మండలి ఉమ్మడి సమావేశాలు పెట్టడానికైనా రెడీ అని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ తప్పకుండా రావాలన్నారు. 48 గంటలు కాకపోతే 2 రోజులు పొడిగించడానికి రెడీగా ఉన్నామన్నారు.

## అంతా ఇంతే!




జనాలను పక్కదోవ పట్టించే సలహాలు ఎన్నిచ్చారో

## పద్మ పురస్కార గ్రహీతలకు

# ప్రభుత్వ సన్మానం

● వెంకయ్య నాయుడు, చిరంజీవిలను సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి ● హైదరాబాద్ లోని శిల్పకళావేదికలో కార్యక్రమం ● రూ.25 లక్షల నగదు పురస్కారం ప్రకటించిన ప్రభుత్వం ● నంది అవార్డును గద్దర్ అవార్డులుగా మార్చడంపై చిరంజీవి హర్షం



3లో

## పారిపోవడానికి

# వైసీపీ సిద్ధమా..?



● వైసీపీకి గుడ్ బై ● జనసేనలో చేరిన ఎంపీ బాలశౌరి ● రాజకీయ జీవితం ఇకపై పవన్ కళ్యాణ్‌తోనే ● జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరిన బాలశౌరి

## తెలుగు కళామతల్లిని గుర్తించిన

# ప్రధాని మోడీ

● పద్మ అవార్డుల గ్రహీతలకు తెలంగాణ ప్రభుత్వ సన్మాన కార్యక్రమం ● హాజరైన వెంకయ్య నాయుడు ● మోడీపై గౌరవంతో అవార్డు తీసుకుంటున్నానని వెల్లడి ● చిరంజీవికి పద్మ విభూషణ్ రావడం ఆనందం కలిగించింది : వెంకయ్య నాయుడు

పద్మ అవార్డుల గ్రహీతలకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ కు ఎంపికైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



3లో

సూర్య
హైదరాబాద్
సోమవారం
5 ఫిబ్రవరి 2024



## వసంత కృష్ణప్రసాద్ టీడీపీలోకి వస్తారన్న వార్తలపై దేవినేని ఉమా సంచలన వ్యాఖ్యలు



టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మైలవరం వైసీపీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ టీడీపీలోకి వస్తున్నారన్న వార్తల నేపథ్యంలో దేవినేని ఉమా వ్యాఖ్యలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేవినేని ఉమా మైలవరం టికెట్ తనదేనని ఎప్పటినుంచో చెబుతున్నారు. ఈ క్రమంలో, ఆయన ఇవాళ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 25 ఏళ్లుగా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ముందుకు నడిచాను. గతంలో టీడీపీలో ఉన్నవారు తలో పార్టీలో చేరి ఆస్తులు సంపాదించుకున్నారు. నాపై హత్యాయత్నాలు కూడా జరిగాయి. ఇవాళ బతికున్నానంటే అందుకు కారణం కార్యకర్తలే. మరో రెండజుల్లో మైలవరం నియోజకవర్గంలో అన్నేరావుపేట నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నా. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్ మైలవరంలో రూ.100 కోట్లు ఖర్చు పెడతామని చెబుతున్నారు. ఈ దుర్మార్గులు తమకు మైలవరం టికెట్ కావాలంటూ పార్టీ దూకి రాజకీయ వ్యభిచారం చేస్తున్నారు. రూ.100 కోట్లు తెచ్చి ఎవడ్ని కొంటావురా నువ్వు? ఎవడికి కావాలి నీ డబ్బులు? ఇలాంటి వాళ్లను తరిమి కొట్టాలి. చావుకైనా నేను వెనుకాడను. కాకిలా బతికే కంటే హంసలా చచ్చేందుకైనా ఈ దేవినేని ఉమా సిద్ధం అంటూ ఉమా నిప్పులు చెరిగారు. గుంటుపల్లి టౌన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో దేవినేని ఉమా ఈ వ్యాఖ్యలు చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో సభా సమరానికి సై

**● ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బడ్జెట్ సమావేశాలు ● నేటి నుంచి అసెంబ్లీ వేదికగా పొలిటికల్ వార్ ● ఇప్పటివరకు బహిరంగ వేదికలపై పార్టీల విమర్శలు ● తమ తమ వ్యూహాలను రక్తికట్టించనున్న అధికార విపక్షాలు ● తెలంగాణలో కాంగ్రెస్ సర్కారుకు తొలి బడ్జెట్ ● ఏపీలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆఖరి బడ్జెట్**




హైదరాబాద్ : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సోమవారం నుంచి రాజకీయాలు మరో రూపును సంతరించుకోనున్నాయి. ఏపీ , తెలంగాణ రాష్ట్రాల్లో బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏపీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు కాగా, తెలంగాణలో పూర్తిస్థాయి బడ్జెట్ సమావేశలు జరగనున్నాయి. దీంతో ఇప్పటి వరకు బహిరంగ వేదికలపై.. విమర్శలు గుప్పించుకున్న ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీలు.. అసెంబ్లీల వేదికగా తమ వాణి వినిపించనున్నాయి. తెలంగాణలో జరగనున్న పార్లమెంటు ఎన్నికలు, ఏపీలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు పైచేయి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న నేపథ్యంలో ఈ సభా వేదికగా.. తమ తమ వ్యూహాలను రక్తికట్టించనున్నాయని తెలుస్తోంది.

**ఏపీ విషయం**

ఏపీలో కీలకమైన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన ప్రచారం ఇప్పటికే ప్రారంభమైంది. దీంతో ప్రధాన ప్రత్యర్థి పార్టీల మధ్య మాటల యుద్ధం ఓ రేంజ్లో సాగుతోంది. సభలు, సమావేశాలు.. ఎటు చూసినా.. హాట్ పాలిటిక్సే కళ్లకు కడుతున్నాయి. అధికార పక్షం వైసీపీ 'సిద్ధం' సభలతో వేడి పుట్టి స్తే.. ప్రతిపక్షం టీడీపీ 'రా.. కదలిరా!' అంటూ.. మరింత సెగ పుట్టిస్తోంది. ఇంకోవైపు.. జనసేన వారాహి యాత్ర కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. మరోవైపు, కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కూడా సోమవారం నుంచి రాష్ట్రంలో యాత్రలకు రెడీ అవుతున్నారు.ఇలా.. రాష్ట్రంలో రాజకీయ వేడి.. హాట్ హాట్గా కొనసాగుతోంది.

ఈ క్రమంలో మరో పొలిటికల్ సెగ సోమవారం నుంచి ఏపీలో మరింత రగులుకోనుంది. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఎన్నికలకు ముందు.. వైసీపీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఆఖరి బడ్జెట్ ఇదే. పైగా అసెంబ్లీ ఆఖరి సమావేశాలు కూడా ఇవే కావడం గమనార్హం. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మంగళవారం సభలో ప్రవేశ పెట్టనున్నారు. ఇదిలావుంటే.. ఈ సమావేశాలను ఎంత వేగంగా అయితే.. అంత వేగంగా ముగించాలని అధికారపక్షం ప్రయత్నిస్తుండగా.. ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మాత్రం.. కనీసం 10 రోజులు అయినా.. సమావేశాలు పెట్టాలని డిమాం డ్ చేస్తోంది. ఇది కూడా వివాదానికి కేంద్రం కావొచ్చు.

ఇక, సమావేశాల్లో కేవలం బడ్జెటపైనే చర్చ కాకుండా.. తమకు ప్రత్యేక అంశాలు ఉన్నాయని టీడీపీ ఇప్పటికే చెబుతోంది. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, పోలవరం, దాడులు, పోలీసుల కేసులు ఇలా .. అనేక అంశాలను టీడీపీ ప్రస్తావిస్తోంది. మరోవైపు.. వైసీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి.. టీడీపీ నుంచి వైసీపీలోకి జంప్ చేసిన వారి విషయంలో మౌనంగా ఉండడాన్ని కూడా సభలో లేవనెత్తనున్నారు. మొత్తంగా టీడీపీ చాలా వ్యూహాత్మకంగా అస్త్ర శస్త్రాలు రెడీ చేసుకుంది. అయితే.. పరిస్థితి ఎలా ఉన్నా.. తట్టుకుని ముందుకు సాగాలని.. వైసీపీ కూడా రెడీ అయింది. దీంతో అసెంబ్లీ వేదికగా.. మాటల తూటాలు, సవాళ్లు మరింత పెరగనున్నాయి. పైగా ఎన్నికలకు ముందు కావడంతో ఈ వేడి మరింత రాజుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**తెలంగాణ పరిస్థితి ఇదీ..**

17 పార్లమెంటు స్థానాలకు త్వరలోనే నోటిఫికేషన్ రానుండడం, ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఎన్నికల్లోనూ తన సత్తా నిరూపించుకుని 12-15 స్థానాలు కైవసం చేసుకోవాలని అధికార పార్టీ కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్న దరిమిలా.. అసెంబ్లీ వేదికగా.. గత ప్రభుత్వ పాలనలో లోపాలు ఎత్తి చూపేందుకు సమాయత్తం అవుతోంది. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి సభలో సీఎం రేవంతడ్డి .. తన లక్ష్యాన్ని స్పష్టంగా చెప్పడం గమనార్హం. పైగా.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేవారు ఎవరని ఆయన గద్దించారు. ఈ పరిణామాలు.. సభలో చర్చకు రావడం ఖాయం. ఇక, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ కూడా.. ఈ రెండు మాసాల కాలంలోని కాంగ్రెస్ పాలనా లోపాలను.. సంక్షేమ పథకాలను ప్రస్తావించి.. హడావుడి చేసి, పార్లమెంటు ఎన్నికల్లో తమ హవా తగ్గకుండా చూసుకునే ఎత్తుగడలు సిద్ధం చేసింది. కృష్ణాజలాలు, కేంద్ర సాయం వంటివి బీఆర్ ఎస్ ప్రస్తావించే ఛాన్స్ ఉంది. ఎలా చూసుకున్నా.. సభా సమరం.. వాడి వేడిగా సాగనుందనడంలో సందేహం లేదు.

# సీట్ల సర్దుబాటు కొలిక్కి



**● టిడిపి- జనసేన అధినేతల సుదీర్ఘ చర్చలు ● నియోకవర్గాలవారీగా బలాబలాలపై దృష్టి ● జనసేనకు 25 నుంచి 30 స్థానాలు కేటాయించే ఆస్కారం ● తాజా భేటీలో దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం**

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మధ్యాహ్నం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో దాదావు 3 గంటల పాటు ఈ అంశంపై చర్చించారు. సీట్ల సర్దుబాటుపై ఈ భేటీలో దాదావు పూర్తి స్పష్టత వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనసేనకు ఎన్ని సీట్లు కేటాయించాలి.?, ఏయే నియోజకవర్గాలకు సంబంధించి ఎవరికి గెలువు అవకాశాలు ఉన్నాయన్న సర్వేల ఆధారంగానే తుది కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, రాజోలు, రాజానగరంలో జనసేన పోటీ చేస్తుందని ఇప్పటికే పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేన అభ్యర్థిగా మచిలీపట్నం నుంచి బాలశౌరి పోటీ చేసే అవకాశం ఉంది. ఇతర అభ్యర్థుల ఎంపికపైనా చర్చలు కొలిక్కి వచ్చినట్లు సమాచారం.

**జనసేనకు ఎన్ని సీట్లంటే.?**

ఈ సమావేశంలో జనసేనకు 25 నుంచి 30 స్థానాలు కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే, తమవైపు నుంచి ఆశావహులు పెద్ద ఎత్తున ఉన్నారని.. ఇంకొన్ని స్థానాలు కేటాయించాలని పవన్ చంద్రబాబుకు చెప్పినట్లు తెలుస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల్లో 50 శాతం షేర్ ఉండాలని జనసేన చెబుతున్నట్లు సమాచారం. అంతేకాకుండా.. విశాఖలోనూ పార్టీ బలంగా ఉందని పవన్ చెప్పినట్లు తెలుస్తోంది. కాగా, గత 4 రోజులుగా హైదరాబాద్ లోనే మకాం వేసిన ఇరువురు నేతలు ఆయా పార్టీల అభ్యర్థుల ఎంపికపై విడివిడిగా కసరత్తు చేశారు. తాజా భేటీలో దీనిపై ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. జనసేన పోటీ చేసే స్థానాల్లో టీడీపీ ఆశావహులకు నచ్చచెప్పి వారి రాజకీయ భవిష్యత్తుకు ఆ పార్టీ అధిష్ఠానం హామీ ఇవ్వనుంది. అటు, టీడీపీ పోటీ చేసే స్థానాల్లో జనసేన ఆశావహులకు సర్ది చెప్పి వారి పొలిటికల్ కెరీర్ కు జనసేన అధిష్ఠానం హామీ ఇవ్వనుంది. సీట్ల అంశంపై ఇరు పార్టీల నేతలకు నచ్చజెప్పాక ఓ మంచి రోజు చూసుకుని స్థానాలను ప్రకటించేందుకు చంద్రబాబు, పవన్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది

# నెల్లూరు కోర్టు ఫైళ్ల మిస్సింగ్ కేసులో మంత్రి కాకాణికి సీబీఐ క్లీన్ చిట్



నెల్లూరు కోర్టు ఫైళ్ల మిస్సింగ్ కేసులో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఉపశమనం దక్కింది. ఆయనకు సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చింది. నేరం జరిగిన తీరు

**● ఫైల్స్ మిస్సింగ్ కేసులో ఆయన పాత్ర లేదని తేల్చి చెప్పిన కేంద్ర దర్యాప్తు సంస్థ ● సయ్యద్ హయత్, షేక్ ఖాజా రసూల్ నిందితులని వెల్లడి ● ఛార్జిషీట్‌లో వివరాలు పేర్కొన్న సీబీఐ అధికారులు**

పట్ల మంత్రి కాకాణికి అవగాహన లేదని, ఫైళ్ల మిస్సింగ్ కేసులో ఆయన పాత్ర లేదని కేంద్ర దర్యాప్తు సంస్థ తేల్చింది. సయ్యద్ హయత్, షేక్ ఖాజా రసూల్‌లను సీబీఐ దోషులుగా పేర్కొంది. దొంగతనాలు అలవాటున్న వీరే కోర్టులో ఉన్న బ్యాగ్ దొంగిలించారని చార్జ్ షీట్‌లో స్పష్టం చేసింది. సీబీఐ తాజాగా మంత్రి కాకాణికి దోషులతో సంబంధం లేదని తేల్చిచెప్పింది. ఇక ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ పోలీసుల విచారణను సీబీఐ సమర్థించింది. ఏడాది పాటు విచారణ జరిపిన సీబీఐ అధికారులు 88 మంది సాక్షులను ప్రశ్నించారు.

ఇందుకు సంబంధించిన 403 పేజీల చార్జిషీట్ రూపొందించింది. కాగా సీబీఐ క్లీన్ చిట్ ఇవ్వడంతో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఉపశమనం లభించింది. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధంలేదని ఆయన మొదటి నుంచి చెబుతూ వచ్చారు. సీబీఐ విచారణకైనా తాను సిద్ధమంటూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో సీబీఐ విచారణ మొదలుపెట్టిన విషయం తెలిసిందే.

## ఎన్నికల్లో వైసీపీకి లబ్ధి చేకూర్చేలా డీఎస్పీల బదిలీలు



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్నికల్లో వైసీపీకి లబ్ధి చేకూర్చేలా డీఎస్పీల బదిలీలు జరిగాయని కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నా యుడు ఫిర్యాదు చేశారు. 42 మంది బదిలీలపై విచారణ జరపాలని లేఖలో కోరారు. 10 మంది పేర్లు, వారిపై ఉన్న అభియోగాలను సీఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని తిరుపతి కలెక్టర్ లక్ష్మీశ కలవడంపైనా అచ్చెన్న ఫిర్యాదు చేశారు. ఆయనను బదిలీ చేసి, ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రొటోకాల్ పక్కన పెట్టి ఎమ్మెల్యేను కలెక్టర్ కలిశారు. గత ఎన్నికల్లో భూమన తక్కువ మెజార్టీతో గెలిచారు. లక్ష్మీశ నిష్పక్షపాతంగా ఉంటారనే నమ్మకం మాకు లేదని పేర్కొన్నారు.

### విజయవాడ పశ్చిమ టిక్కెట్ గయాసుద్దీన్‌కు ఇవ్వాలి


విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : రానున్న ఎన్నికల్లో విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సీటును జనసేన పార్టీ తరవున షేక్ గయాసుద్దీన్ కు ఇవ్వాలని భవానివురంలోని హజ్రత్ సయ్యద్ గాలిబ్ షాహిద్ దర్గా ప్రాంత ముస్లిం పెద్దలు జనసేన తెలుగుదేశం నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం దర్గా ప్రాంతంలోని ముస్లిం పెద్దల ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లిన జనసేన విజయవాడ నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాసుద్దీన్ (ఐజా)దర్గాలో బాబా వారికి చాదర్ ను సమర్పించిన అనంతరం వారు ఆయనను ఘనంగా సత్కరించారు.

## 9న చాగల్లు రచ్చబండ కార్యక్రమానికి వైఎస్ షర్మిల



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు గ్రామంలో ఈనెల 9వ తేదీన శుక్రవారం ఉదయం 9 గంటలకు రచ్చబండ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల హాజరు కానున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తెలిపారు. ఈ సందర్భంగా రచ్చబండ నిర్వహించే సభా స్థలాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నేతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ , ఉభయగోదావరి జిల్లాల పర్యవేక్షకులు సుంకర పద్మశ్రీతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు అరిగెల అరుణకుమారి, చాగల్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోణిగే రాంబాబు, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆర్గనైజేషన్ చిన్నం మురళీకృష్ణ, కొవ్వూరు సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గంధం బాబ్జి, కొవ్వూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జొన్నకూటి రవి, తాళ్లపూడి కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సాయినా సుబ్బారావు, పీసీసీ సభ్యులు గద్దం సాయిబాబా, జిల్లా ఉపాధ్యక్షులు కొణిదెల శ్రీనివాసరావు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బండి విజయభాస్కర్, బీసీ నాయకులు మీసాల సత్యనారాయణ, పాలకుర్తి మణి, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో 10 అంశాలపై చర్చకు పట్టు



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఆయన నివాసంలో ఆ పార్టీ శాసన సభాపక్షం భేటీ అయింది. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధానంగా చర్చించారు. సమావేశాల్లో మొత్తం పది అంశాలపై చర్చకు పట్టుబట్టాలని తెలుగుదేశం యోచిస్తోంది. అప్పుల ఊబిలో రాష్ట్రం, సౌర విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో ప్రభుత్వ పెద్దల బినామీలకు వేల ఎకరాల కేటాయింపు-అనుచిత రాయితీలు తదితర అంశాలపై చర్చించారు. వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల బాదుడు, స్థానిక సంస్థల నిధుల దారి మళ్లింపు, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయకపోవడాన్ని సభలో చర్చకు తీసుకురావాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. విశాఖ రైల్వే జోన్‌కి అవసరమైన భూమి అప్పగించకుండా రాష్ట్రప్రభుత్వం మోకాలడ్డటంపై టీడీఎల్పీ చర్చించింది. కరవు మండలాల ప్రకటనలో వైఫల్యం, మిచౌంగ్ తుపాను బాధిత రైతుల్ని ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యంపైనా శాసనసభాపక్షం సమాలోచనలు జరిపింది. పవన్ కల్యాణ్‌తో భేటీ సారాంశాన్ని చంద్రబాబు నేతలతో పంచుకున్నారు. త్వరలో మూడు స్థానాలకు రాజ్యసభ ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థిని నిలబెట్టే అంశంపైనా చర్చ జరిగినట్టు సమాచారం.

## ఫెయిల్యూర్ సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతాడు



అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : అబద్ధాలు, అసత్యాలతో ప్రజలను వంచిస్తున్న జగన్ కు ప్రజాకోర్టులో శిక్ష పడడం ఖాయం అని, అతి పెద్ద ఫెయిల్యూర్ సీఎంగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఎన్నికల ముందు ఊరూరా తిరిగి అడ్డగోలుగా హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన జగన్ నేడు ప్రజలను నిట్టనిలువునా మోసం చేశాడని దుయ్యబట్టారు. ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబు అధ్యక్షతన టీడీఎల్పీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాకోర్టు జగన్ నెరవేర్చని హామీలపై టీడీఎల్పీ ఛార్జ్ షీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ...మేనిఫెస్టో, పాదయాత్రలో మొత్తం 730 హామీల్లో 21 శాతం కూడా అమలు చేయకుండా 99 శాతం అమలు చేశానంటూ ప్రజల్ని వంచిస్తున్నాడని అన్నారు. మోస పూరిత మాటలతో ప్రజలను మోసం చేస్తున్న జగన్ కు మరో రెండు నెలల్లో ప్రజాకోర్టులో శిక్ష తప్పదని చంద్రబాబు అన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి మాట తప్పి మడమ తిప్పి రూ.64 వేల కోట్ల భారం మోపాడు. మద్య నిషేధం హామీని..అటకెక్కించి మద్యం అమ్మకాలపై ఆదాయాన్ని తాకట్టు పెట్టి రూ.25 వేల కోట్లు అప్పులు తెచ్చాడు. 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ హామీ గాలికొదిలేశాడు. నిత్యావసర వస్తువుల ధరలు, పన్నులు, ఛార్జీలతో ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం మోపాడు. పెట్రోల్ డీజిల్ ధరలపై మాట తప్పి....జనం జేబులు కొల్లగొడుతున్నాడు. వారంలో సీపీఎస్ రద్దు హామీపై మాట తప్పాడు. తెలియక హామీ ఇచ్చానంటూ తప్పించుకున్నాడు. మెడలు వంచైనా ప్రత్యేక హోదా సాధిస్తానన్న హామీపై మాటే మాట్లాడడం లేదు. జలయజ్ఞం అంటూ ఆర్భాటంగా ప్రకటించి, ఒక్కటంటే ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ హామీ ఏమైందో తెలీదు. సొంత జిల్లాలో ఏర్పాటు చేస్తానన్న స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై నాలుక మడతేశాడు. పోలీసులకు వీక్లీ ఆఫ్ హామీ గాలికొదిలేశాడు.ఇలా ఒక్కటని కాదు....తాను ఇచ్చిన ఏ హామీనీ జగన్ అమలు చేయలేదు ? అని చంద్రబాబు దుయ్యబట్టారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

## పారిపోవడానికి వైసీపీ సిద్ధమా..?



గుంటూరు, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమక్షంలో బాలశౌరి పార్టీలో చేరారు. వైసీపీకి గుడ్ బై చెప్పిన ఎంపీ బాలశౌరి.. జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. చేరిక అనంతరం సభలో మాట్లాడిన బాలశౌరి ప్రస్తుతం రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా కనిపించడం లేదన్నారు. జనసేనలోకి వచ్చినందుకు ఆనందంతో తనకు ఊపిరి ఆడటం లేదన్నారు. వైఎస్సార్ హయాంలో ఎంపీగా చేసినప్పుడు తనకు చాలా తృప్తిని ఇచ్చిందని తెలిపారు. గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేక పోయామని చెప్పారు. పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని బాలశౌరి మండిపడ్డారు. దమ్ము, ధైర్యంతో గొంతు ఎత్తే వ్యక్తి పవన్ అని చెప్పుకొచ్చారు. పవన్‌తోనే ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో పవన్ ఉన్నారు కనుకే రాష్ట్రంలో కొద్దో, గొప్పో ప్రజాస్వామ్యం అమలు అవుతోందన్నారు. చాలా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రయత్నించినా రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదన్నారు. జగన్ ప్రభుత్వం టెండర్ పిలిస్తే ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. అమరావతి రాజధానికి ప్రతిపక్షంలో ఉండగా జగన్ సంపూర్ణ మద్దతు ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక మాట మార్చారని ఎంపీ బాలశౌరి ధ్వజమెత్తారు.

## ఉద్యోగులు దాచుకున్న నగదును వెంటనే చెల్లించాలి



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రభుత్వ ఉద్యోగులు కుటుంబ అవసరాలకు దాచుకున్న జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, డి ఎ, సరెండర్ లీవులు, పిఆర్సి అరియర్స్, పదవీ విరమణ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రెటరీ జనరల్ పలిసెట్టి దామోదర్ రావు వారి రాష్ట్ర కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది. ఆదివారం విజయవాడలోని రెవెన్యూ భవన్లో ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, ఏపీజేఏసీ అమరావతి సంయుక్తంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశం చైర్మన్ బొప్పరాజు అధ్యక్షతన నిర్వహించింది. ఈ సమావేశానికి బొప్పరాజు, పలిశెట్టితో పాటు రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా బొప్పరాజు, పలిశెట్టి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు రావలసిన బకాయిలను చెల్లిస్తుందని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. రాత్రి అనక పగలనకా నిత్యం శాంతి భద్రతల పరిరక్షణలో నిమగ్నమై ఉన్న పోలీసులకు రెండు సంవత్సరాల నుండి సరెండర్ లీవ్ లు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితి అర్థం చేసుకుని ముఖ్యమంత్రి ఉద్యోగ సంఘాలకు రెండు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ క్రింద ప్రతినెలా క్రమం తప్పకుండా చందాలు చెల్లిస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందక ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఆందోళనలు చెందుతూ తీవ్ర అవస్థలు పడుతున్నారని బొప్పరాజు తెలిపారు. 2022 ఫిబ్రవరిలో ఉద్యమించిన సమయంలో ముఖ్యమంత్రి, ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారుల సమక్షంలో అంగీకరించిన సమస్యలను పరిష్కారంలో జాప్యం చేస్తున్నారని తెలుపుతూ ఇచ్చిన హామీలు అమలు కాకపోతే భవిష్యత్తులో ఉద్యోగులు, పెన్షనర్లు ఇంకా ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. చర్చల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాత్రమే నెరవేర్చమని అడుగుతున్నామే తప్ప కొత్త కోరికలు ఏమి కోరలేదని తక్షణమే సమస్యలు పరిష్కరించి ఉద్యోగుల పెన్షనర్లలో ఉన్న ఆందోళన తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని బొప్పరాజు, పలిసెట్టి తెలిపారు.



# తెలుగు కళామతల్లిని గుర్తించిన ప్రధాని మోడీ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : పద్మ అవార్డుల గ్రహీతలకు నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసింది. దేశంలోనే రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ కు ఎంపికైన భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, పద్మ అవార్డులకు అర్హులను ఎంపిక చేయడంలో కొత్త విధానం కనిపిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోందని కొనియాడారు. గుర్తింపు దక్కని వ్యక్తులను గుర్తించి పద్మ పురస్కారాలు ఇస్తోందని వివరించారు. తెలుగు సినీ కళామతల్లికి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్ల వంటి వారైతే... చిరంజీవి మూడో కన్ను అని వెంకయ్యనాయుడు అభివర్ణించారు. చిరంజీవికి పద్మ విభూషణ్ అవార్డు రావడం సంతోషం కలిగించిందని అన్నారు. ఇష్టమైన పనిని కష్టపడి చేస్తే నష్టపోయేది ఏదీ ఉండదని... పట్టుదలకు కృషి తోడైతే ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు. నేను జీవితంలో పెద్దగా అవార్డులు తీసుకోలేదు, సన్మానాలు పొందలేదు. మీకు అవార్డు ఇస్తున్నాం అని కేంద్రం చెప్పింది... మోదీ మీద గౌరవంతో అవార్డు తీసుకుంటున్నా అని స్పష్టం చేశారు. ఇక, ప్రజా జీవనంలో ఉన్న వ్యక్తులు విలువలు పాటించాలని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

# తేల్చుకుందా రండి

## టార్గెట్ కెసిఆర్

**ప్రాజెక్టులపై తాడో..పేడో**

**తెలంగాణను ముంచిన కేసీఆర్**

**ఆంధ్రప్రదేశ్‌కు లొంగిపోయిన బిఆర్ఎస్ సర్కార్**

**చేసిన పాపాలను కప్పిపుచ్చుకునే యత్నం**

**అసెంబ్లీ సమావేశాల్లో నీటి వాటాలపై మాట్లాడుదాం**

**కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసారు. ప్రాజెక్టులపై శాసనసభ, మండలి ఉమ్మడి సమావేశాలు పెట్టడానికైనా రెడీ అని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ తప్పకుండా రావాలన్నారు. 48 గంటలు కాకపోతే 2 రోజులు పొడిగించడానికి రెడీగా ఉన్నామన్నారు. ఎవరు తెలంగాణను ముంచారో తేల్చుదామంటూ కేసీఆర్ కు సీఎం రేవంత్ సవాల్ విసిరారు. దీని పైన ఇప్పుడు కేసీఆర్ నిర్ణయం ఏంటనేది ఆసక్తి కరంగా మారుతోంది. కృష్ణా, గోదావరి నదులపై మాజీ సీఎం కేసీఆర్చేసిన పాపాలను కప్పి పుచ్చె ప్రయత్నం చేస్తున్నారని, దీని వల్ల రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంతడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్కు లొంగిపోయిన విధానం వివరించారు. విభజన చట్టం ప్రకారం కృష్ణ గోదావరి నదుల మీద ప్రాజెక్ట్ ల ను కేంద్రాన్ని అప్పగించే విది విధానాలు ఖరారు చేశారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ఇదే అంశం పైన మాట్లాడాలని సూచించారు. ప్రభుత్వం తరవున తాను, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతామన్నారు.

బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్ రావు సమస్యలపై ఎంత సేపయినా అసెంబ్లీలో మాట్లాడవచ్చన్నారు. వారిద్దరూ మాట్లాడినంత సేపు ఒక నిమిషం కూడా మైక్ కట్ చేయమని అన్నారు.అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ తప్పకుండా రావాలన్నారు. కాలునొప్పి, కంటి నొప్పి అని కేసీఆర్ డ్రామాలు చేయొద్దని అన్నారు. ప్రాజెక్టులపై రెండు రోజులు చర్చిద్దామన్నారు. కేసీఆర్కు అధికారం పోయాక ఎక్కడ నొప్పి వుడుతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసునని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. 2014లో వారి హయాం లో చట్టం రూపొందిచారని, ఈ చట్టం ఇలా ఉండటానికి కారణం వీరేనని ఆరోపించారు. 811 టీఎంసిలను ఎలా విభజించుకోవాలి, దీనిపై ఇరు రాష్ట్రాలు ఎలా పెంచుకోవాలి అనేదానిపై కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీ వేసిందన్నారు. 2015 లో జరిగిన సమావేశంలో ఏపీకి 512, తెలంగాణకు 299 అంటూ అప్పుడే ఒప్పందానికి ఒప్పుకున్నారని రేవంత్ వివరించారు. కృష్ణ పరివాహకం తెలంగాణ లోనే ఎక్కువ ఉంటుందన్నారు. 299 టీఎంసీ లకు ఒప్పుకున్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని సీఎం వివరించారు. కానీ పరివాహక ప్రాంతం ఆధారంగా పంపకాలు జరగలేదని మండిపడ్డారు. 500 టీఎంసీల నీటి హక్కులను ఏపీ కి దారదత్తం చేశారని ఆరోపించారు. గత ఏడాది జనవరి 27 న 16 వ కేఆర్ఎంబీ మీటింగ్ జరిగిందన్నారు. ఈ సమావేశంలో కేంద్రానికి ప్రాజెక్ట్ లను అప్పగిస్తామని ప్రభుత్వం ఒప్పుకుందన్నారు. 17 వ బోర్డు సమావేశంలో కూడా ఇదే జరిగిందన్నారు. 2023 మార్చిలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దీని నిర్వహణ కోసం బోర్డుల కోసం ప్రభుత్వం నిధులను కేటాయించిందన్నారు. కాగా ఈ నెల 8వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. కేసీఆర్ సభకు హాజరైతే ప్రాజెక్టుల అంశం కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

నల్లగొండకు వెళ్లి నిరసన తెలపడం కాదు ముందు అసెంబ్లీలో చర్చ పెడదాం రా.ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రాజెక్టు జలాలపై చర్చకు రండి.రెండు రోజులు ప్రాజెక్టుల శ్వేతపత్రంపై చర్చిద్దాం. రెండు రోజులు చాలవంటే సమావేశాలను పొడగిద్దాం. కేసీఆర్, కేటీఆర్, హరీష్, కవిత రావు అందరూ రండి.నీకు నిజాయితీ, చిత్తశుద్ధి ఉంటే సమావేశాలకు హాజరవ్వాలి. మీకు పూర్తి అవకాశం ఇస్తాం... ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం.నిజానిజాలేంటో నిరూపిద్దాం రా.ఎవరు ద్రోహి, ఎవరు తెలంగాణకు అన్యాయం చేశారో తేలిపోతుంది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత బి.ఆర్.ఎస్ పాలనపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# సర్కార్‌పై సమరనాదం

- మరో పోరాటానికి కేసీఆర్ సన్నద్ధం
- నల్లగొండ నుంచి శ్రీకారం చుట్టే అవకాశం
- ఇక సెంటిమెంట్ అస్త్రంగా ప్రాజెక్టుల అంశం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రభుత్వం పైన తొలి పోరాటానికి సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ లక్ష్యంగా రాజకీయ యుద్దానికి సై అంటున్నారు. ఇందు కోసం కార్యాచరణ ఖరారు చేసారు. సమర్థవంతంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తూనే,కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు ఇస్తే రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తింటాయని చెబుతున్న కేసీఆర్ ఇదే అంశాన్ని అస్త్రంగా మలచుకొని ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. రేవంత్ ప్రభుత్వం పైన కేసీఆర్ తొలి అస్త్రం సంధించారు. తాజాగా పార్టీ ముఖ్య నేతలతో సమా వేశమైన కేసీఆర్ కీలక నిర్ణయం ప్రకటించారు. ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు ప్రతిపక్షంలో ఉంటూ సమర్ధంగా పని చేద్దామని సూచించారు. రాష్ట్ర హక్కుల ను దెబ్బతీసే ప్రాజెక్టుల అప్పగింత పై ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకున్నట్లుగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అసలు నిజాలేంటో పార్టీ నేతలు ప్రజలకు వివరించాలని సూచించారు. 2014 జూన్ 2 నుంచి 2023 డిసెంబర్ 3వ తేదీ వరకు తెలంగాణ హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ ఎలా పనిచేసినదీ, కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణకు ఉద్యమ కార్యాచరణ రూపొం దించాల్సి ఉందని చెప్పారు. ఇదే అంశం పైన సభల ద్వారా ప్రజల్లోకి వెళ్లాల ని భావిస్తున్నట్లు తెలుస్తోంది. నల్గొండ వేదికగా సభ నిర్వహించాలనే ఆలోచ నలో ఉన్నట్లు సమాచారం. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో కేం ద్రం ఎంత ఒత్తిడి చేసినా రాష్ట్రంలోని ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగించ టానికి ఒప్పుకోలేదని కేసీఆర్ స్పష్టం చేసారు. బలవంతంగా గెజిట్ అమలు చేయటానికి ప్రయత్నస్తే కృష్ణా లో50 శాతం వాటా కోసం పట్టుబట్టామని తెలిపారు. రెండు రాష్ట్రాలకు 50-50 నిష్పత్తిలో నీటి పంపకాల విషయం అపెక్స్ కౌన్సిల్ తేల్చాలని కేఆర్ఎంబీ సమావేశంలో నిర్ణయించినా, తరువాత అపెక్స్ కౌన్సిల్ సమావేశమే జరగలేదని చెప్పారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టుల్లోని పది ఔట్ లెట్లను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకుందని, అదే జరిగే రాష్ట్ర హక్కులను కోల్పోతామని చెప్పినట్లు తెలుస్తోంది. ఇదే అంశం పైన సీఎం రేవంత్ మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ నిర్ణయంలో ఏం జరిగింది వివరించారు. అటు కేసీఆర్ ఇదే అంశం పైన పోరాటానికి సిద్ధమవుతున్న వేళ..రేవంత్ నిర్ణయాలు ఏంటీ.. కేసీఆర్ ఏం చేయబోతున్నారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# సత్కార సౌరభం



- అవార్డు గ్రహీతలకు తెలంగాణ ప్రభుత్వం ఘన సత్కారం
- తెలుగు వారికి అవార్డులు దక్కడం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- నంది అవార్డులు ఇవ్వనందుకు బాధగా ఉందని చిరంజీవి వ్యాఖ్య



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: భారత అత్యున్నత పురస్కారం అందుకున్న చిరంజీవిని ప్రత్యేకంగా తెలంగాణ ప్రభుత్వం సత్కరించింది. వీరితోపాటు పద్మ అవార్డు గ్రహీతలకు సత్కరించింది. చిరంజీవికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం భారత రెండో అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సెలబ్రిటీలు ఆయనను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా వారికి అభినందనలు తెలియజేసింది. తాజాగా పద్మ పురస్కారాలు అందుకున్న తెలంగాణ వారికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా సత్కరించింది. ఆదివారం ఉదయం శిల్పకళావేదికలో ప్రత్యేకంగా ఈ సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇందులో భారత అత్యున్నత పురస్కారం అందుకున్న చిరంజీవిని ప్రత్యేకంగా సత్కరించింది తెలంగాణ ప్రభుత్వం. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి చేతుల మీదుగా ఈ సత్కార కార్యక్రమం జరిగింది. శాలువా కప్పి, ప్రభుత్వం తరవు నుంచి జ్ఞాపికని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గొప్పతనం గురించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ప్రశంసలతో ముంచెత్తారు. చిరంజీవితోపాటు పద్మ శ్రీ పురస్కారాలు అందుకున్న వారిని కూడా తెలంగాణ ప్రభుత్వం సత్కరించడం విశేషం. సత్కారంతోపాటు రూ.25లక్షల నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్టాల్లో కొన్ని ఏళ్లుగా నంది అవార్డులను ఇవ్వలేదని, ఇది తనకు కాస్త బాధగా ఉందని తెలిపారు. ఇప్పుడు తెలంగాణలో గద్దర్ పేరుతో ఈ అవార్డులు ఇస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. పద్మశ్రీ అవార్డులు బడుగు బలహీన వర్గాల పేర్లని ముందుగా ఇవ్వాలని చెప్పిన ఆలోచన మోడీదే అని తెలిపారు. సామాజిక సేవ చేసే బాధ్యత ఆర్టిస్టులు స్వయంగా ముందుకురావాలని, తన అభిమానులు తన కోసం ప్రాణాలు కాదు, రక్తం ఇవ్వాలన్నారు. తాను అవార్డుల కోసం ఎదురుచూడను అని, అవార్డులు రావాలని కోరుకోనని తెలిపారు. పద్మ భూషణ్ వచ్చినప్పుడు ఉన్నంత సంతోషం పద్మ విభూషణ్ వచ్చినందుకు అంతగా ఉత్సాహం లేదన్నారు. పద్మ అవార్డు గ్రహీతలకు ఇలా సన్మానం చేయడం ఇదే మొదటిసారి అని వెల్లడించారు చిరు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలుగు సినిమాలు ప్రపంచ స్థాయికి చేరాయని, నంది అవార్డుల ప్రోత్సాహం అనేది చాలా ఏళ్లు అవుతుందన్నారు. అవి ఇవ్వాలని కోరుతున్నట్టు వెల్లడించారు. ఇక వెంకయ్య నాయుడికి కూడా పద్మ విభూషణ్ పురస్కారం వచ్చిన నేపథ్యంలో ఆయనపై ప్రశంసలు కురిపించారు చిరు. ఆయన ప్రసంగాలకు తాను అభిమానిని అన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని, వ్యక్తిగత విమర్శలు తగవు అని, ప్రస్తుత రాజకీయాలు వ్యక్తిగత విమర్శలతో నడుస్తున్నాయని, వ్యక్తిగత విమర్శల వల్లే తాను రాజకీయాల నుంచి బయటకు రావాల్సి వచ్చిందన్నారు. దుర్భాషలు, వ్యక్తిగత విమర్శలు చేసేవాళ్లని తిప్పికొట్టే విధంగా ప్రజలు నిర్ణయాలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు శనివారం రాత్ర చిరంజీవి ఇంట్లో సినీ, రాజకీయ ప్రముఖులకు ఉపాసన సమక్షంలో చిరంజీవికి సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రాండ్గా పార్టీ అరెంజ్ చేశారు. దీనికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి, ఇతర రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని నిర్మూలించిన ఘనత మోడీదే

- చట్టసభల్లో 33 శాతం రజర్వేషన్ కల్పించిన ఘనత మోడీదే
- త్రిపుల్ తలాక్‌తో ముస్లిం మహిళలకు ఊరట కల్పించింది మోడీనే
- సుపరిపాలన మోడీతోనే సాధ్యం
- మూడోసారి దేశంలో మోడీ ప్రభుత్వం ఖాయం: డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. బడ్జెట్ కు ముందు ఆనవాయితీగా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగం ఒక నూతన ఒరవడి తీసుకొచ్చారనీ అన్నారు. రాజకీయ అంశాలతో సంబంధం లేకుండా నరేంద్రమోదీ ప్రభుత్వం యొక్క ప్రగతి గురించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రసంగిస్తే విపక్షాలు విమర్శలు గుప్పించడం అర్థరహితం అని విమర్శించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్లలో దేశంలో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకలి వేసింది. చంద్రుడి దక్షిణ ధృవంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించడం గర్వకారణం. దేశవ్యాప్తంగా 60 నగరాల్లో జీ20 సమావేశాలు నిర్వహించడంతో పాటు, భారతదేశం పారా ఆసియా క్రీడల్లో రికార్డు స్థాయిలో 111 పతకాలతో సాధించడం స్ఫూర్తిదాయకం.చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేలా నారీశక్తి వందన్ అధినియమ్ బిల్లును ఆమోదించుకోవడం గర్వకారణం. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా కఠిన చట్టాన్ని తీసుకొచ్చాం. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు అర్పించిన వ్యక్తులను స్మరించుకుంటూ, చరిత్రను భావితరాలకు తెలియజేసేలా జయంతి ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం.భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ గౌరవ దివస్ గా జరుపుకొంటున్నాం. తెలంగాణలో సమ్మక్క-సారక్క గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసుకున్నాం. కరోనా, ఉక్రెయిన్-రష్యా యుద్ధం వంటి విపత్కర పరిస్థితుల్లోనూ ప్రజలపై భారం పడకుండా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆదుకుంది. పీఎం ఆవాస్ యోజన ద్వారా 4.10 కోట్ల మందికి పక్కా ఇళ్లు నిర్మించడం, ఈ బడ్జెట్ లో అదనంగా 2కోట్ల మందికి పేదవారికి ఇళ్లు కట్టించేలా నిర్మలా సీతారామన్ గారు ప్రస్తావించారు. మహిళా సాధికారిత కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషి ద్వారా 2 కోట్ల మంది మహిళలు స్వయం సమృద్ధి సాధించారు. కులాలు, జాతులకు అతీతంగా యువశక్తి, మహిళలు, రైతులు, పేదలు అనే నాలుగు స్తంభాల ఆధారంగా దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత, సృజనాత్మక బడ్జెట్. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకు విశ్వసనీయతను కల్పించేలా ఉంది. రాజకీయాలతో, ఎన్నికలతో నిమిత్తం లేకుండా భారతదేశ భవిష్యత్తుకు దోహదమయ్యేలా బడ్జెట్ ను వారు ప్రతిపాదిస్తే దానిని కూడా విపక్షాలు వక్రీకరించడం హేయనీయం. వికసిత్ భారత్కు మూల స్తంభాలైన పేదలు, యువత, మహిళలు, అన్నదాతల సాధికారతకు ఈ బడ్జెట్ కృషి చేస్తుంది. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేందుకు కేంద్ర మధ్యంతర బడ్జెట్ ఉపకరిస్తుంది. భారత రైల్వే రంగానికి రూ. 2.55 లక్షల కోట్లు ప్రకటించడం, అందులో తెలంగాణకు రూ. 5,071 కోట్లు కేటాయించడం గొప్ప విషయం. బడ్జెట్ లో మహిళా సాధికారతపై దృష్టి పెట్టి నారీ శక్తి పేరుతో లక్పతి దీదీ పథకంలో లబ్ధిదారుల సంఖ్యను 2 కోట్ల నుంచి 3 కోట్లకు పెంచాలని నిర్ణయించడం అభినందనీయం. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు రూ.1.27 లక్షల కోట్లు కేటాయించి రైతులకు దన్నుగా నిలిచారు.


## పంచాయతీరాజ్ రిజర్వేషన్లను

# 22 శాతం నుంచి 50%కు పెంచాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పంచాయతీరాజ్ సంస్థలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, చైర్మన్లు, వార్డ్ మెంబర్స్, కౌన్సిలర్స్, కార్పొరేటర్ లలో బీసీలకు జనాభా ప్రకారం 50% రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తెలిపారు. ఈ రోజు తెలంగాణ సచివాలయం నందు మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట రెడ్డి ని కలిసి బి.సి డిమాండ్లపై చర్చలు జరపడం జరిగింది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బీసీ రిజర్వేషను 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 1993లో విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా 24 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లను విజయభాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రి గారు 24 శాతం నుంచి 34 శాతం కు పెంచారు. ఆ ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. కావున తమరు సంబంధించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం 22 శాతం నుంచి 42 శాతంకి పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. గత ప్రభుత్వం చేసిన దుబారా వ్యయాల అక్రమాల వలన రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది. పైగా అప్పులు పేరుకుపోయాయి. అన్ని శాఖలలో బకాయిలు పేరుకుపోయాయి. ఇలాంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను, మన ఆర్థిక పరిస్థితులను మీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కు సంబంధంలేని డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కులాల వారి లెక్కలు సేకరించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి.ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించి పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 శాతం నుండి 42 శాతం కు పెంచాలి. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ కులాల వారి లెక్కలు తీస్తామని జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుతామని జోడోయాత్ర సందర్భంగా ప్రకటించారు. ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం కులాల వారి లెక్కలు సేకరించిన తర్వాత విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లు 29 శాతం నుంచి జనాభా ప్రకారం పెంచాలి. రాహుల్ గాంధీ పెంచుతాం అని ప్రకటించారు.



విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లపై ఉన్న క్రిమిలేయర్ తొలగించాలి.ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించారు. వెంటనే ఇప్పుడు 13 కార్పొరేషన్లకు తోడుగా మరో 40 కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, భరత్, నీల వెంకటేష్, గుజ్జ సత్యం,రాజేందర్, రామకృష్ణ, జయంతి, బలరామ్, శివ, అరవింద్ , రాకేశ్ దత్త, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# బొంద పెట్టుడు పక్కా


- వంద రోజుల్లో గ్యారంటీలు అనుమానమే
- బీఆర్ఎస్ ఓటమి కూడా మంచికే : కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పొలిటికల్ వార్ పెరుగుతోంది. పార్లమెంట్ ఎన్నికల వేళ రెండు పార్టీలు తమ పట్టు కోసం ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాధించి బీఆర్ఎస్ కు అవకాశం లేకుండా చేయాలనేది కాంగ్రెస్ లక్ష్యం. ఈ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకోవటం ద్వారా కాంగ్రెస్ ను దెబ్బ కొట్టాలనేది కేసీఆర్ వ్యూహం. ఈ క్రమంలోనే ఎన్నికలకు సిద్దం అవుతూనే ఒక పార్టీని మరో పార్టీ ఫిక్స్ చేసేందుకు ప్రయత్నిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజ్ గిరిలో కాంగ్రెస్ ను ఓడించటం ఖాయ మని చెప్పుకొచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బీఆర్ఎస్ మంచికే జరిగిం దంటూ కేటీఆర్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. ఉప్పల్ నియోజకవర్గం పార్టీ సమావేశంలో ఆదివారం పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ప్రజలు అర్దమయ్యాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నమ్మి ప్రజలు మోసపోయారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల సర్కార్ అని, చేతల ప్రభుత్వం కాదని ప్రజలు గుర్తించారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు 100 రోజుల్లో అమలు చేయకపోతే బొంద పెట్టుడు గ్యారంటీ అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను చూసి జనం అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేసారు. చిన్న, పెద్ద తేడా లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. రేవంత్ లాగా తాము కూడా తిట్టగలమని చెప్పారు. కానీ, తమకు సభ్యత ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు పార్టీ మంచికే వచ్చాయనేది తన అభిప్రాయంగా కేటీఆర్ వెల్లడించారు. ఇలా అయినా కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు తెలుస్తుందని కేటీఆర్ ఆసక్తికర విశ్లేషణ చేసారు.

# సంస్కృతి, విశ్వాసం, ధర్మం, న్యాయం, సత్యం, జీవన విధానమే భారత తాత్వికత



వనం జ్వాలా నరసింహారావు
80081 37012



## ఋగ్యజుస్సామాథర్వ వేదాల సారం-10

'భారతం ఒక నేల, ఒక దేశం మాత్రమే కాదు. భారతం ఒక సంస్కృతి, ఒక విశ్వాసం, ఒక ధర్మం, ఒక న్యాయం. ఒక సత్యం. అదొక జీవన విధానం. అది ఆకాశమంతటిది! భూగోళమంతటిది! సముద్రమంతటిది! భారతదేశం కర్మ భూమి. కర్మ అంటే పని. కార్మికుడు అంటే పనిచేసేవాడు. కర్మభూమి అంటే పని, కృషి, నైపుణ్యానికి విలువ ఇచ్చే దేశం అని అర్థం. మానవుడు స్వశక్తితో దేవత కాగలడని నమ్మకం కలిగించిన కర్మ భూమి, భారత భూమి. కర్మ, పని, పరిశ్రమ, నైపుణ్యం లాంటి వాటికి అంతటి గౌరవం, స్థాయి, అంతస్తు కలిగించిన భారతతాత్వికత జడం కాదు. భారత తాత్వికత కాల ప్రవాహం వంటిది. అది స్రవంతి! భారత సిద్ధాంతం ఒకటి కాదు, అనేకం. మన తత్త్వం, ప్రకృతి తత్త్వం. భిన్నత్వంలో ఏకత్వం మన జీవన విధానం. వేదాలకు భిన్నమైన జైన, బౌద్ధ, చార్వాకాలతో మనం సహజీవనం చేశాం. ఇస్లాం, క్రైస్తవంతో సహజీవనం చేస్తున్నాం. భారత ధర్మం, సిద్ధాంతం, తాత్వికత, గతాన్ని ధ్వంసం చేయదు. భవిష్యత్తును శాసించదు. సకల ఆలోచనా విధానాలతో గంగా ప్రవాహం లాగా నిరంతరం పవిత్రంగా ప్రవహిస్తుంటుంది. భారతీయులంతా బహు దేవతారాధకులు. ఇది భారతీయ మతం. ఆ జాతి స్వభావం. దాని నాగరికత. దాని సంస్కృతి.'

'వేదానికి మనిషి మీద, అతని సంకల్పం మీద అనంత విశ్వాసం. నరుడు "అహం బ్రహ్మాస్మి", అంటే, బ్రహ్మ వరకు చేరుకోగలడు. ముందు అతడు మానవుడు కావాలి. మానవ సమాజానికి హితవు చేకూర్చిన వారిని దేవతలు అనవచ్చు. ప్రకృతి శక్తులైన సూర్య, చంద్ర, అగ్ని మున్నగు వాటితోనే సకల చరాచర సృష్టి జీవిస్తున్నది, నశిస్తున్నది కాబట్టి వీరు దేవతలు. పృథివి, అప్ జలము, తేజస్సు, వాయువు, ఆకాశం అనేవి పంచ భూతాలు. ఇవి సమస్త సృష్టి, స్థితి, లయాలకు కారణం అవుతున్నాయి. అయితే వేదంలో పంచ భూతాల వంటి నిర్వచనం లేదు. కాబట్టి దేవతల సంఖ్య స్పష్టంగా లేదు.'

'అయినప్పటికీ ఒక ఋజువు ప్రకారం దేవతల సంఖ్య 33గా నిర్ణయించడం జరిగింది. వేదంలో 33 దేవతల వర్గీకరణ ఇలా ఉంది: 11 మంది భూమి మీద (అగ్ని, జలం లాంటి వారు), 11 మంది అంతరిక్ష వాసులు (నాకవాసులు, ఇంద్రాదులు), 11 మంది ద్యులోక వాసులు (సూర్య చంద్రాదులు). వేదంలో ఈ సంఖ్య అంతటితో ఆగినట్లు కనిపించదు. రోలు, మండుకము, సోమము, ఋతువులు, దాతలు, రాజులు, ఇలా పెక్కురు దేవతలున్నారు. వృక్ష, లతా, గుల్మాదులు మానవ జాతి మనుగడకు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ఉదాహరణకు, వేదం వృక్ష ప్రాధాన్యతను గుర్తించింది. వృక్ష, లతా, గుల్మాదులను దేవతల్లో చేర్చింది. సూర్య చంద్రాదులు తమకున్న శక్తుల వల్ల దేవతలైనారు. ఇంద్రుడు, అశ్వినులు, ఋతువులు, కేవలం తమ పరిశ్రమతోనే దేవతలైనారు. మానవ వికాసానికి తోడ్పడిన పనిముట్లు సహితం దేవతలైనాయి. రోలు, రోకలి, రుబ్బురాయి లాంటి మానవ వికాసానికి తోడ్పడిన వాటిని శుభకార్యాలలో పూజిస్తాం. కప్పను దేవతను చేసి స్తుతిస్తాం.'

'అవతరించడం, అంతరించడం ప్రకృతి ధర్మం. సృష్టిలో పరాత్పరుడికి తప్ప ఎవరికీ శాశ్వతత్వం లేదు. అన్నీ మారాలి, అన్నీ అంతరించాలి. కాల వ్యత్యాసం అంతే. సూర్యచంద్రాదులు కూడా అంతరించవలసినవారే! ఋగ్వేదంలో సోమము దేవత అయింది. దానికి అంతటి ప్రభావం ఉండవచ్చు! ఇంద్రాదులకు అదే శక్తిని ప్రసాదించింది. అంతటి సోమము కాలగర్భంలో కలిసి పోయింది. అవతరించడం, అంతరించడం, దేవతలకు వర్తిస్తుంది. వేదంనాటి దేవతలు నేడు లేరు. వారికి ఆరాధన లేదు. వేదంలో అవతారాలు లేవు. ఒక్క చోట వామనుడి ప్రస్తావన వస్తుంది. అప్పటి వామనుడు అవతార పురుషుడు కాదు. అవతారాల సిద్ధాంతానిది మహా ఇతిహాసం! వేదంలో దేవతలు నిరాకారులుగానే స్తుతించబడినారు. ఆరాధించబడినారు. వేదాల్లో విగ్రహారాధన లేదు. వేదం నిండా కామ్య కర్మలే! హవిస్సులు అర్పించడం వరాలు కొనిక్కోవడానికే! కామ్య కర్మలు యజమానులు స్వయంగా చేయరు. పురోహితులతో చేయిస్తారు.'

'పరమాత్మ సత్య స్వరూపుడు. సత్య దర్శనానికి మానవ జాతి సాంతం, దేశ కాల వ్యత్యాసం లేకుండా, నిరంతరం అన్వేషిస్తున్నది. ఇంతవరకు ఎంతటి మహర్షులకు, అవతార పురుషులకూ సత్య దర్శనమే కాలేదు. సృష్టి, స్థితి, లయకారుడగు పరమాత్మ అగమ్య గోచరుడు. అనిర్వచనీయుడు. అతడి, లేదా, ఆమె రూపగుణాలను దర్శించిన వారు ఇంతవరకు ఎవరూ లేరు. పరమాత్మ లభించడు. అందడు. ఆ పరాశక్తి, పరాత్పరుడు, మహోన్నతుడు. అతడు నరుడికి అందడు. మానవుడి జ్ఞానం సర్వేశ్వరుడిని ఎరుగుటకు సాధ్యపడదు. ఆ శక్తే, ఆ పరాత్పరుడే సమస్తాన్ని సృష్టించాడు. ఆధారం లేకుండానే భూమిని, సూర్యచంద్రాది గ్రహనక్షత్రాదులను సృష్టించాడు. విశ్వం, భూమి, సూర్య, చంద్ర, గ్రహ, నక్షత్రాదులకు పరమేశ్వరుడే ఆధారభూతుడు.'

'మానవుడు దర్భలాంటి దుర్బలుడు. వ్యాపారం కోసం ఎన్నో యంత్రాలను కనుగొన్నాడు. అయినా, ప్రకృతిని, మానవ ప్రకృతిని, వ్యక్తిగా తన ప్రకృతిని అర్థం చేసుకోలేకపోయాడు. కాకపోతే మానవుడి దగ్గర ఒక మహత్తున్నది. అదే, ఆలోచన, అన్వేషణ. అది ఆగదు. ఆదిమానవుడి నుంచి భగవంతుడి కోసం అన్వేషిస్తూనే ఉన్నా, భగవంతుడు కనిపించలేదు. మారుగా, భగవంతుడి ప్రతిరూపాలను కల్పించాడు, సృష్టించాడు. అలాంటి ఈశ్వరుడి ప్రతిరూపాలే దేవతలు. మహాత్ములు, యోగు లు, అవతారాలు, ప్రవక్తలు. వీరిలో ఎవరూ భగవంతుడి సంపూర్ణ రూపాన్ని దర్శించలేదు. అందరూ భగవదంశను మాత్రం దర్శించగ లిగారు. భగవంతుడుని మాత్రం కానేకాదు'.

'పరాత్పరుడు అందనివాడు. యోగులు, ప్రవక్తలు వారికి అందిన వారిని మనకు చూపారు. పరాత్పరుడు సత్యం, దేవాదులు విశ్వాసం. వేదం సత్యాన్వేషణమే. సూర్య, చంద్ర, అగ్ని, వాయువులు భగవంతులు కారు. వారు భగవంతుడి అంశామాత్రులే. పరాత్పరుడు కర్త. సూర్య చంద్రాదులు అతని సృష్టి మాత్రమే. వారు అశాశ్వతులు. వారికి అంతం ఉంది. భగవానుడు శాశ్వతుడు. అనంతుడు. ఎవరు భూమిని సృష్టించారో, ఎవని బలం సత్యమగునో, ఎవడు ఆకాశంలో ఆనందవర్ధకమగు జలరాశిని సృష్టించా డో, అతడెవరో తెలియలేదు. ఎవడు అనే ప్రశ్న మాత్రమే మిగిలింది. ఒక విషయం స్పష్టం. ఉన్నది ఒకే సర్వేశ్వరుడు. అతడే సృష్టి, స్థితి, లయ కర్త.'

'కౌత్స ఋషి వేదానికి అర్థం ఉండదనీ, వేదార్థం తెలిసికోరాదనీ సిద్ధాంతరీకించాడు. దీనికేదైనా బలమైన కారణం ఉండి ఉండాలి. ఋషి స్వప్రయోజనం మాత్రం కాదు. వేదం అందరూ చదువరాదనీ, నిషేధించాలనీ అనడం వల్ల కొందరిలో ఆగ్రహం ఉన్న మాట వాస్తవం. అయితే, నాలుగు వేదా ల్లోనూ, ఎక్కడా వేదాధ్యయనాన్ని గూర్చి నిషేధాలున్న దాఖలాలు లేవు. మహర్షులు, మహాత్ములు, కులం, మతం లాంటి మామూలు విషయాలకు లొంగారు. వారికి, తమవంటివే సమస్త ప్రాణులు. వేద పఠనాన్ని గురించిన నిషేధానికి కారణం, వేదకర్మలే ఉపాధిగా జీవించే కొందరు స్వప్రయోజన పరులు ప్రక్షిప్తంగా చేర్చి ఉండవచ్చు. ఇప్పుడు వేదం సకల జనులకూ అందుబాటులోకి వచ్చింది, అన్య మతస్తులు కూడా వేదాన్ని అధ్యయనం చేస్తున్నారు. అంతకు ముందు నిషేధాలు వాస్తవంగా ఉన్నా అవి ఇప్పుడు ఆవిరి అయిపోయాయి. ప్రస్తుతం వేదాధ్యయనానికి శ్రద్ధ మాత్రమే కావాలి, అవసరం కూడా.'

'వేదం సూర్యుడి లాంటిది. సూర్యకాంతి లాంటిది. వేదం కుల, మత, ప్రాంత, దేశాలకు అతీతం అయింది. అది సకల మానవాళికి చెందింది. వెలుగునూ, అగ్గిని మూటకట్టి దాయగల మొనగాడు లేడు. కులమతాలకు అతీతంగా అందరికీ వేదం అందాలనేది భగవత్ సంకల్పం. కుల, మత వివక్ష లేకుండా వేదాన్ని సకల జనులూ తాకాలి. పూజించాలి. అధ్యయనం చేయాలి. వ్యాఖ్యానించాలి. వేదం కన్నా ప్రాచీన గ్రంథం లేదు. వేదాన్ని ఇంట్లో పెట్టుకుంటే చాలు. వేదం నుంచి కర్మ ఆశించవద్దు. జ్ఞానం ఆశించాలి. వేదానికి అర్థం ఉంది. దాన్ని తెలుసుకోలేని వాడు అంధుడు అవుతున్నాడు. అంధునికి వేద కర్మ కనిపిస్తుంది. వేదార్థం కనిపించదు. వేదం చదివి అర్థం చేసుకున్నవాడికి సకల శుభాలు కలుగుతాయి. జ్ఞాన తేజస్సు పాపాలను కడిగి వేస్తుంది. అతనికి స్వర్గం ప్రాప్తిస్తుంది అని అన్నాడు యాస్క ఋషి.'

'ఖమ్మం జిల్లా వల్లభి గ్రామ వాస్తవ్యుడు స్కందస్వామి, ఉద్గీత, వేంకటస్వామి వేదానికి వ్యాఖ్యానం రచించారు. ఆంధ్ర బ్రాహ్మణుడు సాయణాచార్యుడు వేద వ్యాఖ్య రచించాడు. వేదాన్ని అధ్యయనం చేసిన పాశ్చాత్య విద్వాంసులు సాయణుని వ్యాఖ్య ఆధారంగానే వేదాన్ని అర్థం చేసుకున్నారు. తెలుగువారు వేదం వ్యాఖ్యకు అపారమైన సేవలు చేసారు.'


'ఆదునిక భారతీయ వ్యాఖ్యాతల్లో గొప్ప సంఘ సంస్కర్త, మహర్షి దయానందుడు అగ్రగణ్యుడు. వేదాన్ని గురించి అంతకు ముందు ఎరుగనంతటి ప్రచారం చేశాడు. వర్ణ వ్యత్యాసం లేకుండా సకల జనులకూ వేదం ఉపదేశించాడు. ఆర్యసమాజం స్థాపించాడు. ఆసేతు హిమనగం అనేకులను బ్రాహ్మణులను చేశాడు. నేటి ఆర్య సమాజీయులకు వేదం ప్రమాణం కాదు కాని దయానందుడు ప్రమాణం! దయానందుడికి మాత్రం వేదం ప్రమాణం. భారతీయులకు ఒకే గ్రంథం వేదం, ఒకే ఈశ్వరుడు ఉండాలని ప్రయత్నించారు దయానందులు. భారత ధర్మం అచ్చంగా గ్రంథం మీద ఆధారపడి లేదు. సదాచారాలు, సంప్రదాయాలు దీనికి మూలాధారం. భిన్నత్వంలో ఏకత్వం భారతీయ సంప్రదాయం. ఆది శంకరుడు సహితం అద్వైతం ద్వారా ఏకేశ్వర ప్రతిపాదన చేసి సరిదిద్దు కున్నారు. దయానందుడు వేదాన్ని కర్మ మార్గంగా అంగీకరించాడు. వేదం జ్ఞాన మార్గమనీ, ఆధ్యాత్మిక ఔన్నత్యమనీ అంటారు. వేదాలు, ఉపనిషత్తులు, బ్రాహ్మణలు, పురాణాలు, కావ్యాలు, ఇతిహాసాలు, విభిన్న తాత్త్వికతలనూ, సిద్ధాంతాలనూ ప్రతిపాదించినా సహజీవనం చేస్తాయి. వేదాన్ని వ్యాఖ్యానించిన అరవిందులు వేదాలకు అంతరార్థాలు వెలికి తీసే ప్రయత్నం చేశారు.'

'శుక్ల యజుర్వేదానికి "శ్రీమద్వాజసనేయి మాధ్యందిన శుక్ల యజుర్వేద సంహిత" అనే పూర్తి పేరు రావడాన్ని గురించి మహీదర భాష్యం వివరించింది. తొలుత వేదం బ్రహ్మ నుంచి పరంపరగా లభించింది. వ్యాసమహర్షి మనుష్యుల మందమతిత్వాన్ని గురించి ఆలోచించి, వేదాన్ని ఋగ్యజుస్సామాథర్వణ అనే నాలుగుగా విభజించాడు. వాటిని వేద వ్యాసుడు పైల, వైశంపాయన, జైమిని, సుమంతులకు ఉపదేశించాడు. వారు వారి శిష్యులకు ఉపదేశించారు. అలా పరంపరంగా వేదం సహస్రశాఖలయింది. తరువాత వ్యాస వైశంపాయనుడు యాజ్ఞ్యవల్క్యాదులగు తన శిష్యులకు యజుర్వేదం ఉపదేశించాడు.'

ఒకప్పుడు వైశంపాయనునికి దైవికంగా, ఏదోకారణాన కోపం వచ్చింది. అప్పుడు యాజ్ఞ్యవల్క్యుడిని తన శిష్యత్వం నుంచి బహిష్కరించాడు. యోగ బలంకల యాజ్ఞ్యవల్క్యుడు తను నేర్చిన విద్యను వాంతి చేశాడు. గురువు ఆజ్ఞాపించగానే, వైశంపాయనుడి ఇతర శిష్యులు తిత్తిరి పక్షులు అయినారు. యాజ్ఞ్యవల్క్యుడు వాంతిచేసిన విద్యను భుజించారు. ఆ యజస్సులో బుద్ధిమలినాలు అయ్యారు. అందువలన కృష్ణ యజస్సులు అయినాయి. అప్పుడు యాజ్ఞ్యవల్క్యుడు బాధపడ్డాడు. అతడు సూర్యుడిని ఆరాధించాడు. సూర్యుడి నుండి శుక్ల యజస్సులను అందుకున్నాడు. ఆ యజస్సులను జాబాలి, బౌధేయ, కాణ్వ, మాధ్యందినాది పదిహేను మంది శిష్యులకు బోధించాడు. వాజసని పుత్రుడు యాజ్ఞ్యవల్క్యుడు కావున వాజసనేయి అయింది. మాధ్యందిన మహర్షికి లభించినందున మాధ్యందిన అయింది. ఆ విధంగా ఈ వేదం "శ్రీమద్వాజసనేయి మాధ్యందిన శుక్ల యజుర్వేద సంహిత" అయింది.'

**(డాక్టర్ దాశరథి రంగాచార్య వేద సంహితల ఆధారంగా)**

## ధ్యానం - జ్ఞానం



అహంకారం మంట వెలిగించి
అవివేకం పంట పండించి,
అజ్ఞానం తోటలో,
అహంకారం మంటలో
అసహనం గాలిలో,
అవేశం వంటలో,
నా మాటే నెగ్గాలి,
నా పాటే పాడాలి!
పంతం సంతలో,
మానవుడే దానవుడై..
పగ, ప్రతీకారం, కక్షలు,
కాల నాగులై బుస కొట్టి...
బంధాలు బలై పోతాయి!
స్వప్నాలు బూడిదై పోతాయి!
జీవన సంగీతం మరణ మృదంగమై...
విలయ తాండవం చేస్తుంది?
నువ్వు ఎక్కడ? నేను ఎక్కడ?
భార్యా భర్తల బంధ మెక్కడ?
ఒడంబడిక సూత్రాలు గాలి కథలై
శూన్యంలో కలిసి పోతాయి!
"నీతి కట్టె లాంటిది,
కోర్కె మంట లాంటిది "
ఆ పద్మ వ్యూహంలో...
అందరం అభిమన్యులమేనా?
సహనం, కృతజ్ఞత దైవిక లక్షణాలు!
సందేహం సంతలో,
కనిపించని ముంతలో,
మూటలో కుటుంబ యుద్ధాలు!
"నువ్వెంత, నీ బ్రతుకెంత?!"
"నువ్వు నాకు వొద్దు! నేను నీతో ఉండను,
నువ్వు చెత్త! అమ్మో నువ్వు...! "
ఇలా అవమానం సరుకులై...,
ఒకరికొకరు మిగులుతారు!
కలియుగం, మలి యుగం అంటూ
కబుర్లు, కథలు వొద్దు!
జీవన సంగీతం వినాలంటే,
విశ్వ సౌందర్యం కనాలంటే,
క్షమ, క్రమ శిక్షణ, సహనం,
శాంతి దారిలో...
కలువ పూలై ధ్యానం, జ్ఞానం
వెలగాలంతే!
విద్వంసం వొద్దు! అనురాగం ముద్దు!

**– శ్రీనివాసరాజు పెన్మెత్స**
**9550 981 531**

## బాపు నీవు మళ్లీరావాలి



అతి సాధారణ రూపం
అసామాన్యమైన వ్యక్తిత్వం
ఖద్దరు పంచె చేతి కర్ర
చరఖా తిప్పుతూ
మనమధ్య నివసించిన నిరాడంబరం
దేశం ఆయనను పిలిపించి జాతిపిత అని
ప్రేమతో గౌరవించింది బాపూజీ అని
ఆయనే మనకు తెచ్చింది స్వాతంత్ర్యం
అయన ఉపయోగించలేదు ఆయుధం
ఆయన భోధించింది అహింస సత్యం
దేశం కోసం వదిలిపెట్టాడు
విలాసవంతమైన జీవితం
విదేశీ దుస్తులను బహిష్కరించాడు
ఖాధీ వస్త్రాలు ప్రవేశపెట్టాడు
మనుషుల మధ్య అంతరాలు తుడిచివేసాడు
సత్యాగ్రహం అనే ఆయుధం
తెల్లవాడిపై ఎక్కుపెట్టాడు
అన్ని మతాలవారు
ఒకే జాతి అని హితవు పలికాడు
ఇపుడు ఏది ఆశయం?
ఇపుడు ఏది ఆదర్శం?
ఇపుడేది శాంతి సహనం?
మానవుడు దానవుడు గా మారిపోయాడు
స్వార్థం తలకెక్కుంచుకున్నాడు
నాది నేను అనే గర్వంతో విర్రవీగుతున్నాడు
రాజకీయం అనే విషం చిమ్ముతున్నాడు
కులాల కుతంత్రాలు చేస్తున్నాడు
మతాల విద్వేషాలు రెచ్చగొడుతంన్నాడు
ఉన్నవాడు లేనివాడిని దోచేస్తున్నాడు
చట్టాన్ని న్యాయాన్ని డబ్బుతో కొనేస్తున్నాడు
పేదవాడు ఖరీదైన వైద్యం చేయించుకోలేక
వల్లకాటికి ఊరేగుతున్నాడు
స్త్రీల ప్రాణాలు మానాలు హరిస్తుంటే
పోలీసుశాఖ కళ్లప్పగించి చూస్తోంది
అహింస ఒక మిధ్యగా మిగిలిపోయింది
బాపు నీవు కలలగన్న రాజ్యం ఇదికాదు
నీ త్యాగానికి విలువ లేదు
బాపు నీవు మళ్లీరావాలి
మళ్లీ మానవాళికి మార్గదర్శకం చెయ్యాలి

**అరుణ డేనియల్**
**9000606889**

## విచ్చుకున్న రెక్కలు



స్వేచ్ఛకు
కొత్తగా మొలిచిన రెక్కల్లా
రివ్వున ఎగిరి
తను కోరుకున్న సామ్రాజ్యానికెగసి
మబ్బుల గుబురుల్లో దూసుకెళ్లి
ఇన్నాళ్లు ముడుచుకున్న
ఆశల విహంగాలు
కెరటాల్లా ఉవ్వెత్తున ఎగసి పడుతుంటే
అందమైన వసంతంలో
పచ్చని చిగురులు తొడిగేవేళ
అంతులేని మెరుపుల హరివిల్లుని
పొదరిల్లు చేసుకుని
పంజరపు సంకెళ్లు తెంచుకున్న శుభవేళ
విచ్చుకున్న రెక్కలు
ఆశల విహంగాల్లా
రివ్వున ఎగిరి పోయేను నవ జీవనంవైపు...

**– నాగముని. యం**
**9490856185**

## పాతాళభేరి



సూరిగోడు చేదబావిలో
"పాతాళభేరి" వేశాడు
బిందెలు బొక్కెనలు
చేంతాళ్ళు చానా వచ్చాయి
ఊరూరంతా వుండజేరి
వారోరి సామాన్లు ఏరుకొని
ఇండ్లకు పోయినారు
పరంటన పొద్దుగుంకతావుంది
సూరిగోడి కాలికి
నా కంచుబిందె తగిలి ఖంగ్మంది
చీకట్లు ముసరతావుండాయి
యీదరగాలీస్తావుంది
నా పైట గాలికెగిపోయింది
సూరిగాడు చూపులు
యాడో చిక్కుకున్నాయి
క్షణంలో నే పైట సర్దుకున్నా
నా కళ్ళు
సిగ్గుతో వాలిపోయాయి
మా అమ్మ అరుపుతో
నా గుండె గుభేళ్లంది
కంచు బిందెను ఎత్తుకుంటుంటే
సూరిగోడి వూపిరి వెచ్చగా తగిలింది
వాడెప్పుడూ గొంతిప్పి చెప్పనూలేదు
నేనూ నా గుండెలోని
మాటను వినిపించనూ లేదు
ఊరిడిచొచ్చి ఎన్నోయేళ్ళు గడిచినా
ఏ పాతాళభేరి వేసి లాగినా
నా గుండెపాతాళంలో
దాగిన వాడి జ్ఞాపకం
గుండెసడిని వీడి బయటికి రాదు !

**సురేంద్ర రొడ్డ, 9491523570**

## బాల కథల సంకలనం "బాలమందారాలు"

బాల సాహిత్యమే ఇప్పుడు ముందుండి పిల్లల కోసమే చక్కటి కథలు, గేయాలు ,పాటలను విరివిగా ప్రాచుర్యం లోకి తెస్తుంది.పిల్లలు కథలు అంటే చెవి కోసుకుంటారు .మరి ఆ కథల్ని పిల్లలే రాస్తే, చదవడానికి ఎలాంటి ఆటంకం ఉండదు. చిన్న చిన్న ఊహలకు మెరుగైన ఆలోచనలు తోడైతే అద్భుతమైన కథలు వస్తాయనడంలో అతిశయోక్తి లేదు.కథలను చెప్పే బాధ్యతను బాల సాహిత్యకారులు తమ భుజాలపై వేసుకు న్నారనటంలోసందేహంలేదు .బాల సాహిత్యమే ఇప్పుడు ముందుండి పిల్లల కోసమే చక్కటి కథలు, గేయాలు ,పాటలను విరివిగా ప్రాచుర్యంలోకి తెస్తుంది పిల్లలు కథలు అంటే చెవి కోసుకుంటారు .మరి ఆ కథల్ని పిల్లలే రాస్తే, చదవడానికి ఎలాంటి ఆటంకం ఉండదు. చిన్న చిన్న ఊహలకు మెరుగైన ఆలోచనలు తోడైతే అద్భుతమైన కథలు వస్తాయనడంలో అతిశయోక్తి లేదు. నాయనమ్మ, బామ్మ ,అమ్మ ఏదో ఒక పిట్ట కథలు చెప్పి పిల్లలకు తినిపిస్తారు .ఆ కథలు వారికి అర్థమైతున్నయో తెలియదు. కానీ అమ్మ చెప్పే కమ్మని కథలు వింటూ కడుపు నింపుకుంటారు. ఇవన్నీ ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో పెద్దలు తప్పనిసరిగా పిల్లలకు ఆసక్తి గొలుపే కథలు, గేయాలు చెప్పేవారు .సిద్ధిపేటకు చెందిన పెందోట వెంకటేశ్వర్లు, శ్రీవాణి సాహిత్య పరిషత్ , స్థాపించి ఆ సంస్థల ఆధ్వర్యంలో బాలల కథల పోటీలు నిర్వహించి వాటిని" బాలమందా రాలు2022 పెందోట బాల కథల పోటీల సంకలనం గా తీసుకురావడం అభినందనీయం.



ఆపదలో ఉన్న వారిని చేయిచాచి సహాయం అడిగినటువంటి వారికి లేదనకుండా తప్పనిసరిగా ఎంతో కొంత సహాయం చేయాలి అనే చక్కటి సందేశాన్ని కలెక్టర్ శివ ,రైతు రామయ్య పాత్రల ద్వారా "రైతు గొప్పతనం" కథలో చక్కటి సందేశాన్ని మల్లుగారి రేష్మ (పదవ తరగతి) అందించింది "పరోపకారార్థం ఇదం శరీరం" అనే సూక్తి ఇందులో అంతర్గతంగా ఇమిడి ఉంది.

చదువుకుంటేనే పిల్లలు ఉన్నత స్థితికి చేరుకుంటారని లేకపోతే వాళ్ళ భవిష్యత్తు అంధకారంగా మారుతుందనే చక్కటి నీతిని "మార్పు" అనే కథలో లక్ష్మీ గణేష్ ( 9వ తరగతి) అందించడం జరిగింది .

కందుకూరి శృతి (పదవ తరగతి) అందించిన చక్కటి కథ "చదువును విడవకు ".ఇందులో చదువుతోపాటు, ఆశయాన్ని కూడా నేర్చుకోవచ్చని తన సంపాదనలో కొంత భాగం పేదవాళ్లకు సహాయం చేస్తూ, చేరదీసి చదివించడం లాంటి అంశాలు నేటి కాలం విద్యార్థులకు ఉపయోగపడేలా చక్కటి సందేశాన్ని ఇచ్చింది.

"ప్రోత్సాహం" కథలో కే .రేవతి (పదవ తరగతి) ప్రోత్సాహం ఉంటే ఏదైనా ఒక రంగంలో విద్యార్థులు చక్కగా రాణించవచ్చని అనే నీతిని తెలియ జెప్పే ప్రయత్నం చేసింది.

పిల్లి ,ఎలుక, కుక్క, కోడిపుంజు పాత్రల ద్వారా ఆపదలో ఉన్న మిత్రులను ఎలా కాపాడుకోవాలో శ్రీవల్లి (9వ తరగతి) రాసిన "మిత్ర లాభం"అనేఈ కథను చదివితే తెలుస్తుంది.

ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి కథలో ఏదో ఒక చక్కటి నీతిని చిన్నారి విద్యార్థులు రాయడం నిజంగా అభినందనీయం .తెలిసి వచ్చింది, చిలుక ఉపాయం ,తల్లి కోరిక ,పరిసరాల పరిశుభ్రత విద్యతో విజయం ఇలాంటి మరెన్నో చక్కటి కథలను విద్యార్థులు అందించడం గొప్ప విషయం. విద్యార్థులందరూ రాసిన కథలను కథల పోటీలు నిర్వహించి ," బాలమందారాలు" 2022అనే పేరుతో బాల రచయితల కథల పుస్తక రూపంలో తీసుకు వచ్చి తన సాహిత్య పిపాసను చాటుకున్నారు. ఇలాంటి కథల సంకలనాలు వారి ఆధ్వర్యంలో సంపాదకులుగా మరెన్నో రావాలని కోరుకుంటూ వెంకటేశ్వర్లు గారికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.

పుస్తకంలోని పేజీల సంఖ్య 48. పుస్తకం ధర 50 రూపాయలు. పుస్తకం ముఖచిత్రం బహుమతులు పొందిన విద్యార్థులతో ఆకర్షణీయంగా ఉంది.

పుస్తక ప్రతులకు: శ్రీవాణి సాహిత్య పరిషత్, ఇంటి నెంబర్ 15బి90 , హనుమాన్ నగర్ , సిద్దిపేట 502103

పుస్తక సమీక్షకులు: యాడవరం చంద్రకాంత్ గౌడ్, 9441762105

## సమాజంలో వెలుగులు నింపే దివిటీలు

ఈ మధ్యకాలంలో తెలుగు సాహిత్యంలో అనేక నూతన ప్రక్రియలు వస్తున్నాయి. అందులో కొన్ని మాత్రాగణాలతో కూడి ఛందోబద్ధ నియమాలను కలిగి ఉంటే, మరికొన్ని ఎలాంటి ఛందో నియమం లేకుండా ఉన్నాయి. అలా ఆధునిక వచన కవిత్వంలో ఎలాంటి ఛందోనియమం లేకుండా కేవలం ప్రాస యుక్తంగా వచ్చిన లఘురూప కవితా ప్రక్రియ దివిటీలు. ప్రముఖ కవి, సినీ దర్శకుడు, నంది అవార్డు గ్రహీత డా. దీపక్ న్యాతి ద్వారా ఖ్యాతి పొందిన ఈ ప్రక్రియను అనేక మంది తెలుగు కవులు అనుసరిస్తున్నారు. ఆ కవిత్వంతో పుస్తకాలను ప్రచురిస్తున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన పద్మావతి కూడా ప్రక్రియ పేరుతోనే "దివిటీలు" అనే పుస్తకాన్ని ప్రచురించారు.




సామాజిక చైతన్యంను కలిగించి సమాజంలో మంచి మార్పు రావడానికి ఈ దివిటీలు తోడ్పడాలనే ఆశయంతో పద్మావతి ఈ కవిత్వంను రాశారు. సమాజంలో ఉన్న అనేక విషయాలను గమనించి తన అనుభవాన్ని రంగరించి మానవత్వం, మమతాను బంధాలు, ఆత్మీయత, నైతిక విలువలు, సంస్కృతీ సాంప్రదాయాలు, చరిత్ర పురాణాలు, కాలుష్యం నష్టాలు మొదలగు ఎన్నో అంశాల గురించి ఇందులో ప్రస్తావించారు కవయిత్రి. అలతి అలతి పదాలతో అల్లిన ఈ దివిటీలు పుస్తకంలో ఉన్న ప్రతి దివిటీ ఒక ఆణిముత్యమే. మచ్చుకు ఓ నాలుగు దివిటీలను పరిశీలిద్దాం.

**కాలుష్యం కోరలు చాస్తుంది**
**అజ్ఞానం రెక్కలు తొడిగింది**
**బతుకు భయం పెరిగింది**
**జీవితమే వ్యథగా మిగిలింది..**

మానవ తప్పిదాల వల్ల నేడు కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుంది. ఈ కాలుష్యంతో చెట్టు చేమలు నిర్వీర్యమై పోతున్నాయి. జంతుజాలం నశించిపోతుంది. మానవుడిని అనేక ఆరోగ్య సమస్యలు చుట్టుముడు తున్నాయి. తద్వారా మానవుడి జీవితమే సమస్యల వలయంగా మారిపోయిందని కాలుష్యం గురించి తెలియజేస్తూ ఈ దివిటీ ద్వారా ప్రజలను చైతన్యం చేశారు.

**చెమటతో మట్టిని తడిపే శ్రమజీవి**
**మట్టినే దైవంగా భావించే భాగ్యజీవి**
**మట్టిలో సిరులను పండించే కష్టజీవి**
**లోకానికే ఆకలి దప్పులు తీర్చే ధన్యజీవి..**

అందరికీ అన్నం పెట్టే రైతన్న గురించి ఎంత చెప్పిన తక్కువే. తన చెమట చుక్కలతో మట్టి నుండి విలువైన ధాన్యరాశులను పండించి ప్రజలందరి ఆకలి తీర్చే అన్నదాత రైతు నిజంగా ధన్యజీవి అంటూ రైతు గొప్పతనమును తెలియజేశారు.

**చరవాణికే నిత్యం అంటుకుపోతున్నాం**
**మమతల బంధాలను మరిచిపోతున్నాం**
**ఒంటరి జీవితాల పాలవుతున్నాం**
**సమయం విలువలు మరిచిపోతున్నాం..**

మానవ సంబంధాలను అణిచివేస్తున్న అతి పెద్ద పెనుభూతం చరవాణి. చిన్నపిల్లల దగ్గర నుండి పెద్దల వరకు మొబైల్ ఫోన్ ను పట్టుకొని విడవడం లేదు. ఇంకెవరితో పనిలేదు అన్నట్టు అవసరం ఉన్నా లేకపోయినా మొబైల్ చూస్తూనే ఒంటరి జీవితాన్ని గడుపుతూ సమయాన్ని వృధా చేస్తున్నాడనే విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చాలా చక్కగా తెలిపారు.

**చిన్న చిరునవ్వు చాలు స్నేహానికి**
**ధనంతో పనిలేదు మంచితనానికి**
**మంచి మాటలే పదివేలు పరిచయానికి**
**ఆత్మీయతలే చాలు బంధుత్వానికి..**

స్నేహానికి ఎల్లలు లేవు. మనిషికి మాటే ఆభరణం. చిన్న చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించడం ద్వారా మనం ఎంతో మంది స్నేహితులను సంపాదించుకోవచ్చు. బంధుత్వం నిలబడాలంటే మంచి మాటలు, ప్రేమ, ఆత్మీయత ఉండాలని తెలియజేస్తూ స్నేహం, బంధుత్వాల విలువల గురించి చెప్పిన తీరు బాగుంది.

ఇలా ఇందులో ఉన్న దివిటీలన్నీ సాధారణ పాఠకులకు కూడా అర్థమయ్యే రీతిలో సులభమైన రీతిలో ఉన్నాయి. ప్రాస యుక్తంగా ఉండటం వల్ల గాన యోగ్యంగా ఉన్నాయి. దివిటీకి ప్రదాన బలం ప్రాస కాబట్టి దానిపై మరింత శ్రద్ధ పెడితే బాగుండు. పద్మావతి రాసిన ఈ దివిటీలు మరెందరికో స్ఫూర్తిదాయకం. ఇందులోని దివిటీలన్నీ చక్కని సందేశంతో సమాజంలో వెలుగులు నింపేలా ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్ని రచనలతో పద్మావతి అలరించాలని ఆశిస్తూ అభినందనలు.

**దివిటీలు పుస్తకం వెల. 75 రూ.**
**రచయిత. పద్మావతి 9652446264**
**సమీక్షకులు.. కందుకూరి భాస్కర్. 9703487088.**

## అమ్మ దేవత...

దేవత...
దేహం ధరిస్తే అమ్మ
తను తనువు చాలిస్తే..
చెమ్మగిలు గుండెకు
శాశ్వత చిరునామా.



**డా.డి.వి.జి. శంకరరావు,**
**మాజీ ఎంపీ, 9440836931.**

## ఏక్ ఫిల్మ్ కథ ఇప్పుడు తెలుగులో ప్రసారం



1999లో రంగస్థలంపై తన కళాత్మక ప్రయాణాన్ని ప్రారంభించినేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పూర్వ విద్యార్థి, గోపాల్ దత్, 'ముఝే కుచ్ కెహనా హై', 'తేరే నామ్', 'సామ్రాట్ కో.' మరియు 'ఫిల్మిస్తాన్' వంటి చిత్రాలలో నటించారు. ఇటీవలే థియేటర్‌తో మళ్లీ కనెక్ట్ అయిన అతను సీమా పహ్వా దర్శకత్వం వహించిన 'కోయి బాత్ చలే' లో నటించాడు. జీ థియేటర్ నిర్మించిన ఈ ఉద్వేగభరితమైన సాహిత్య సంకలనం దిగ్గజ రచయితల ఆరు కథలను ప్రదర్శిస్తుంది మరియు హరిశంకర్ పర్సాయి యొక్క క్లాసిక్ కథ 'ఏక్ ఫిల్మ్ కథ'ని గోపాల్ వివరించారు. 'ఏక్ ఫిల్మ్ కథ' విభిన్న ప్రేక్షకులతో ప్రతిధ్వనిస్తుందని నమ్ముతున్నారు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల ప్రేక్షకులు 'ఏక్ ఫిల్మ్ కథ'తో కనెక్ట్ అవుతారని అన్నరు. బాలీవుడ్ చిత్రాలను దక్షిణ భారత భాషల్లోకి రీమేక్ చేసే ట్రెండ్ ఉందని మాకు తెలుసు. ఓవరాల్ గా భారతీయ సినిమా అన్ని చోట్లా ఒకేలా ఉంటుంది. అనేక సాధారణ మసాలా చిత్రాలు ప్రాథమిక కథాంశంలో చాలా మార్పులు లేకుండా ప్రాంతీయ భాషలలో రీమేక్ చేయబడ్డాయిఅని అన్నారు.

# స్వచ్ఛత స్టోర్ ప్రారంభించిన అమెజాన్

దేశంపారిశుద్ధ్యంగా ఉండాలని భారత ప్రభుత్వం వారి లక్ష్యాన్ని వేగవంతం చేయడానికి మరియు పరిశుభ్రత యొక్క ప్రాధాన్యతను శక్తివంతం చేయడానికి ఒక గణనీయమైన చర్యలో భాగంగా, గజేంద్ర సింగ్ షెకావత్, జల్ శక్తి శాఖ మంత్రి, భారత ప్రభుత్వంతో పాటు అమెజాన్ ఇండియా, స్వచ్ఛత స్టోర్ ను ఆరంభించింది. భారత ప్రభుత్వం వారి పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన భారతదేశం కలతో అనుసంధానంగా, ఈ చొరవ ప్రపంచంలో అతి పెద్ద పారిశుద్ధ్య చొరవ, స్వచ్ఛ్ భారత్ మిషన్ ను మద్దతు చేసే లక్ష్యాన్ని కలిగి ఉంది. భారతదేశవు విక్రేతదారులు, ఎస్ఎంఈలు మరియు తయారీదారులు నుండి వేక్యూమ్ క్లీనర్స్, శానిటరీ వేర్, వాటర్ ప్యూరిఫైర్స్, మాప్స్ చీపుళ్లు ఇంకా ఎన్నో పరిశుభ్రం చేసే 20,000కి పైగా వస్తువుల పై అమెజాన్ స్వచ్ఛత స్టోర్ గొప్ప డీల్స్ ను అందిస్తుంది. దీనితో పాటు పరిశుభ్రమైన వాతావరణాన్ని నిర్వహించడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి కూడా కస్టమర్స్ కు అవగాహన కలిగిస్తుంది, పరిశుభ్రత మరియు ఆరోగ్యాలను ప్రోత్సహించే అవసరమైన వస్తువులను సులభంగా పొందడానికి ఈ స్టోర్ అన్నీ ఒకే చోట లభించే గమ్యస్థానంగా సేవలు అందిస్తుంది. జల్ శక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ మా ట్లాడుతూ భారతదేశంవ్యాప్తంగా పారిశుద్ధ్యం మరియు ఆరోగ్య పద్ధతులను మెరుగుపరచడానికి స్వచ్ఛ్ భారత్ మిషన్ సమగ్రమైన విధానానికి ప్రాతిని ధ్యంవహిస్తుంది. ఆరోగ్యవంతమైన, పరిశుభ్రమైన మరియు మరింత సుసంపన్నమైన జాతిని సాధించే మా డ్రైవ్ పట్ల అమెజాన్ స్వచ్ఛత స్టోర్ ప్రధానమైన సాధనం. స్వచ్ఛత స్టోర్ ను విజయవంతంగా ప్రారంభమవడం గురించి నేను అమేజాన్ ను అభినందించడానికి ఆనందిస్తున్నాను.



పర్యావరణం కోసం ఉజ్జ్వలమైన భవిష్యత్తును నిర్ధారించడానికి ఉమ్మడి ప్రయత్నాలలో శక్తిని మరియు భాగస్వామ్య నిబద్ధతను మేము బలంగా విశ్వసిస్తాం. అని అన్నారు.

# మైండ్ వార్స్ స్పెల్ బీ 2023 ఛాంపియన్



హైదరాబాద్ : ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన మైండ్ వార్స్ స్పెల్ బీ ఇండియా 2023 ముగింపు నోయిడా ఫిల్మ్ సిటీ సెక్టార్ 16 ఏలో జరిగింది, ఇక్కడ 4 నుండి 9 తరగతుల విద్యార్థులు ఇంగ్లీష్ స్పెల్లింగ్‌లను సవాలు చేయడంపై తమ పట్టును ప్రదర్శించారు. జీ ఎంటర్‌టైన్ మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ యొక్క ఎడ్యుటైన్‌మెంట్ ఇనిషియేటివ్ అయిన మైండ్ వార్స్ ద్వారా జాతీయ స్థాయి పోటీ నిర్వహించబడింది, ఇది భారతదేశంలోని అతిపెద్ద స్పెల్లింగ్ పోటీ కోసం దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులను ఒకచోట చేర్చింది. ఈవెంట్ ముగింపు దేశవ్యాప్తంగా నెలల తరబడి ప్రిపరేషన్ మరియు క్వాలిఫైయింగ్ రౌండ్‌ల ముగింపు. ఇది భారతదేశంలోని 250 నగరాల్లోని 730 పాఠశాలల నుండి 64,000 కంటే ఎక్కువ మంది విద్యార్థులచే భాషా నైపుణ్యాల యొక్క అద్భుతమైన ప్రదర్శనను కలిగి ఉంది. ఈ విద్యార్థులు వారి సంబంధిత పాఠశాలల్లో విజేతలుగా నిలిచారు, అందులో మొదటి 24 మంది విద్యార్థులు, ప్రతి విభాగంలో 8 మంది ఫైనలిస్టులు గ్రాండ్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. జాతీయ స్థాయిలో నిర్వహించబడిన రెండవ సీజన్ యొక్క గ్రాండ్ ముగింపును ప్రముఖ క్రీడా వ్యాఖ్యాత, కంపెర్ మరియు స్పెల్ మాస్టర్ అయిన శ్రీ చారు శర్మ నైపుణ్యంగా మోడరేట్ చేసారు, అతను రెండవసారి ఈ పాత్రను పోషించాడు, ఈవెంట్ విజయవంతమయ్యేలా చూసింది. సీనియర్ కేటగిరీ విజేత అనిమేష్ పాణిగ్రాహి, మైండ్ వార్స్ స్పెల్ బీ ఛాంపియన్‌గా మారడం అనేది నా స్కూల్ మరియు మెంటార్‌ల నుండి కృషి, సంకల్పం మరియు తిరుగులేని మద్దతుతో సాగిన ప్రయాణం. ఈ విజయం నాది మాత్రమే కాదు; ఇది అనేక పదాలను జయించడం మరియు మైండ్ వార్స్‌ను నిర్వచించే అభ్యాస స్ఫూర్తిని స్వీకరించడం యొక్క వేడుక. ఆ వేదికపై సరిగ్గా వ్రాయబడిన ప్రతి పదం మన అపరిమితమైన సామర్థ్యాన్ని అన్‌లాక్ చేసే దిశగా ఒక అడుగును సూచిస్తుంది. ఈ విజయం కేవలం విజయం కాదు; ఇది పదాల విజయం మరియు ప్రేరేపిత మనస్సు యొక్క స్థితిస్థాపకతకు నిదర్శనం అన్నారు.

# ముజిగల్ స్టెప్ అప్ బూట్‌క్యాంప్




హైదరాబాద్ : సంగీత విద్యలో మహోన్నత సంస్థగా వెలుగొందుతున్న ముజిగల్, తమ స్టెప్ అప్ బూట్‌క్యాంప్‌తో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. గత నెలాఖరులో హైదరాబాద్‌లోని 12 అకాడమీలలోని ఉపాధ్యాయుల కోసం రూపొందించబడిన ఈ లీనమయ్యే కార్యక్రమం ఫిబ్రవరిలో జరగబోయే దేశవ్యాప్త బూట్‌క్యాంప్‌కు నాంది గా నిలిచింది .20,000 మంది విద్యార్థులు, 350+ అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు మరియు 50+ విలువైన భాగస్వాములను కలిగి ఉన్న ప్రపంచ కమ్యూనిటీతో, ముజిగల్ సంగీత విద్యా రంగాన్ని సమున్నతం చేస్తోంది.

స్టెప్ అప్ బూట్‌క్యాంప్ ఒక శక్తివంతమైన వేదికగా పనిచేయడం తో పాటుగా ప్రభావవంతమైన శిక్షణా సెషన్‌లు మరియు ఆకర్షణీయమైన కార్యకలాపాల ద్వారా బలమైన సంబంధాలను పెంపొందిస్తుంది. ముజిగల్ అకాడమీ ప్రారంభం గురించి ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి ముజిగల్ నిబద్ధతను ప్రదర్శిస్తూ సమగ్ర శిక్షణా సెషన్‌లు నిర్వహించామని , బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ లో హైదరాబాద్‌కు చెందిన పన్నెండు అకాడమీలు సంగీత ప్రదర్శనలో తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాయి. ముజిగల్ మాదాపూర్ విజేతగా నిలవగా, ముజిగల్ బీరంగూడ రన్నరప్‌గా నిలిచిందన్నారు.

క్రికెట్ మ్యాచ్లో అకాడమీ ఉపాధ్యాయులు మరియు కార్పొరేట్ జట్టు మధ్య ఉత్సాహపూరితమైన క్రికెట్ మ్యాచ్ జరిగింది ఇది ముజిగల్ కమ్యూనిటీలోని విభిన్న ప్రతిభను మరియు అభిరుచులను ప్రదర్శించింది, స్నేహాన్ని బలోపేతం చేసిందని రాబోయే నెలల్లో మరిన్ని బూట్‌క్యాంప్‌లు మరియు ఈవెంట్ లు జరుగనున్నాయన్నారు.

### మ్యూజిక్ లైసెన్సింగ్ అథారిటీని
# ధృవీకరించిన బాంబే హైకోర్టు




మ్యూజిక్ లైసెన్సింగ్ విషయంలో దిగ్గజ కంపెనీలు అయినటువంటి ఫోనోగ్రాఫిక్ పెర్ఫార్మెన్స్ లిమిటెడ్ మరియు నోవెక్స్ కమ్యూనికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్అధికారాలను సమర్థిస్తూ.. సంచలన తీర్పుని వెలువరించింది బాంబే హైకోర్టు. కాపీరైట్ యజమానులుగా లైసెన్స్‌లను జారీ చేసేందుకు మరియు కాపీరైట్ సొసైటీలుగా నమోదు చేయడాన్ని కోర్టు సమర్థించింది. జనవరి 24, 2024న వెలువడిన ఈ సంచలన తీర్పు... సౌండ్ రికార్డింగ్‌లకు లైసెన్స్ ఇవ్వడానికి యజమాని హక్కుల పరిధికి సంబంధించిన సుదీర్ఘ చర్చను విజయవంతంగా ముగించింది. ఈ న్యాయ పోరాటంలో ఈ విజయం పీపీఎల్ కు మాత్రమే కాదు. మొత్తం సంగీత పరిశ్రమకు సంబంధించిన విజయం. బాంబే హైకోర్టు యొక్క తీర్పు కాపీరైట్ యజమానులు మరియు ప్రత్యేక లైసెన్సుల హక్కులను కాపాడేందుకు ఉపయోగపడుతుంది. కాపీరైట్ చట్టాలను ఉల్లంఘించకుండా అలాగే ఎవరు పడితే వారు కాపీరైట్ మ్యూజిక్ ను వాడుకోకుండా పీపీఎల్ కు మరింత అధికారాలను అందిస్తుంది. ఇది ఒరిజినల్ మ్యూజిక్ లేబుల్ విలువను, అలాగే వారు కష్టపడి సంపాదించిన సొమ్ములో ఏర్పాటు చేసిన పెట్టుబడులను కాపాడుతుంది. ఈ విజయం సంగీత పరిశ్రమ యొక్క విజయం. దీనిద్వారా క్రియేటివ్ కాన్సెప్ట్ లు గౌరవించబడతాయి మరియు సంరక్షించబడతాయి. అంతేకాకుండా రాబోయే రోజుల్లో కళాకారులు వారు అందించిన సంగీతానికి తగ్గ ఫలితాన్ని పొందుతారు మరియు వారి సంగీతం కూడా పరిరక్షించబడుతుంది అని అన్నారు పీపీఎల్ ఎండీ మరియు సీఈఓ జీబీ ఆఈర్.

### భారత్ మొబిలిటీ ఎక్స్‌పోలో
# యమహా పవర్స్



న్యూఢిల్లీ : గ్లోబల్ మొబిలిటీ షో - భారత్ మొబిలిటీ యొక్క ప్రారంభ ఎడిషన్‌లో పాల్గొంటున్నట్లు ఇండియా యమహా మోటార్ ప్రై. లి, ప్రకటించింది. 400 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న యమహా పెవిలియన్, ఈ అద్భుతమైన మోటార్‌సైకిల్ స్కూటర్ శ్రేణి, ఆకర్షణీయమైన దుస్తులు, ఉపకరణాలు మరియు వినూత్న సాంకేతికతతో సందర్శకులను ఆకట్టుకుంటుంది, ఈ అద్భుతమైన ఈవెంట్‌లో, ఆవిష్కరణ మరియు ద్విచక్ర వాహనాల పట్ల దాని అభిరుచిని ప్రదర్శిస్తుంది. స్వేచ్ఛ. ఆధునిక మోటార్‌సైక్లింగ్‌లో విప్లవాత్మక మార్పులు చేస్తూ అధునాతన సాంకేతికతలను కలిగి ఉన్న ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో యమహా ముందంజలో ఉంది. యమహా నిబద్ధత యొక్క గుండె వద్ద చలనశీలత యొక్క సరిహద్దులను నెట్టడం, నేటి డైనమిక్ మరియు యువ తరం యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను ముందుకు తీసుకురావడంలో అంకితభావం ఉంది

### భారత్ గ్లోబల్ మొబిలిటీ ఎక్స్‌పో 2024లో
# హ్యుందాయ్ మోటార్ మొబిలిటీ ఫర్ ఆల్




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన సాంకేతికంగా అధునాతన ఉత్పత్తులను 1వ భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2024లో ప్రదర్శించింది. మొబిలిటీ ఫర్ ఆల్ అనే థీమ్ ఆధారంగా, ప్రగతి మైదాన్ హాల్ 6లోని హ్యుందాయ్ మోటార్ ఇండియా పెవిలియన్ కంపెనీని సమర్పించింది. భారతదేశం పట్ల విజన్ మరియు భారతదేశం పట్ల దాని నిబద్ధతను హైలైట్ చేసింది. భారత్ గ్లోబల్ మొబిలిటీ ఎక్స్‌పో 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా పాల్గొనడంపై వ్యాఖ్యానిస్తూ, హ్యుందాయ్ మోటార్ ఇండియా కార్పొరేట్ వ్యవహారాల ఏవిపి వర్టికల్ హెడ్ శ్రీ వునీత్ ఆనంద్ ఇలా అన్నారు.

ప్రత్యేకమైన భారత్ గ్లోబల్ మొబిలిటీ ఎక్స్‌పో 2024. ఇది మా ఉత్పత్తులు సాంకేతికతలను ప్రేక్షకులకు ప్రదర్శించడానికి మాకు అవకాశం ఇచ్చింది. హ్యుందాయ్ మోటార్ ఇండియాగా, 'మేడ్ ఇన్ ఇండియా, వరల్డ్ ఫర్ ది వరల్డ్' స్ఫూర్తి ని ప్రతిబింబిస్తూ, స్థానికీకరణకు సంబంధించిన మా ప్రయాణంలో మేము గర్వపడుతున్నాము. మా నిబద్ధత కార్లకు మించినది; ఇది భారతదేశ ఇంజనీరింగ్ పరాక్రమం మరియు వృద్ధికి నిబద్ధత. కీలకమైన భాగాలలో 100% స్థానికీకరణను సాధించడం 'మేక్ ఇన్ ఇండియా' చొరవ పట్ల మన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. దేశవ్యాప్తంగా ఉన్న మా అత్యాధునిక సౌకర్యాలు, కొనసాగుతున్న పెట్టుబడులతో పాటు, శ్రేష్ఠత కోసం మా దృష్టిని నొక్కిచెబుతున్నాయి. భారతదేశంలో హ్యుందాయ్ ప్రయాణం కేవలం ఆటోమొబైల్స్ కంటే ఎక్కువ; ఇది పురోగతి, సమాజ అభివృద్ధి మరియు ఆవిష్కరణల యొక్క కనికరంలేని అన్వేషణ యొక్క కథనం, ఇది భారతదేశ భవిష్యత్తు పట్ల మన శాశ్వత నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. అని అన్నారు.

### కార్కినోస్ క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన
# ఉదయానంద హాస్పిటల్స్



నంద్యాల : ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, ఉదయానంద హాస్పిటల్స్, తమ క్యాన్సర్ సెంటర్, ఉదయానంద - కార్కినోస్ క్యాన్సర్ సెంటర్‌ను కార్కినోస్ హెల్త్‌కేర్‌తో కలిసి ప్రారంభించింది. రోగులకు నాణ్యమైన, సమగ్రమైన ఆంకాలజీ కేర్ సేవలను అందించడానికి ఒక సహకార కార్యక్రమంగా ఇది నిలవటం తో పాటుగా నంద్యాల నివాసితులకు పూర్తి ఆరోగ్య సంరక్షణను అందుబాటులో తీసుకురానుంది. ఈ ఇరు సంస్థల ముఖ్య ప్రతినిధులతో పాటు, స్థానిక రాజకీయ ప్రముఖులు కూడా ఈ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయానంద హాస్పిటల్స్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ కార్కినోస్‌తో కలిసి ఈ అర్థవంతమైన కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది. ఇది క్యాన్సర్‌కు సంబంధించి అధిక-నాణ్యత సేవలను అందించడం, రోగులకు శ్రద్ధ మరియు కరుణతో చికిత్స చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.. అని అన్నారు.

# గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మూడవ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు

ముంబై గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ మూడవ త్రైమాసికం ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ఈ సందర్భంగా గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బి. ఎస్. యాదవ్ మాట్లాడుతూ... గోద్రెజ్ ఆగ్రోవెట్ ఈ ఏడాది తృతీయ త్రమాసికంలొ ప్రధానంగా దేశీయ పంటల సంరక్షణ మరియు పాల వ్యాపారాల ద్వారా పన్ను తర్వాత లాభంలో 26% బలమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఆస్టెక్ లైఫ్ సైన్సెస్ను మినహాయిస్తే, పన్ను తర్వాత లాభంలో వృద్ధి 65% కంటే ఎక్కువగా ఉంది. ఆస్టెక్ యొక్క ఎంటర్ప్రైజ్ వ్యాపారం చాలా సవాలుగా ఉన్న బాహ్య మార్కెట్ పరిస్థితులను ఎదుర్కొంటోంది, ఇది దాని టాప్లైన్ మరియు మార్జిన్ పనితీరును తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరించారు. ఆస్టెక్ మరియు వెజిటబుల్ ఆయిల్ మినహా, అన్ని ఇతర వ్యాపారాలు లాభదాయకతలో బలమైన వృద్ధికి దోహదపడ్డాయి. గోద్రెజ్ ఆగ్రోవెట్ గత రెండు సంవత్సరాల్లో దాని పరపతి ప్రొఫైల్తో పాటు ఆపరేటింగ్ క్యాష్ ఫ్లోలలో కూడా గణనీయమైన అభివృద్ధిని సాధించింది. ఇది సమర్థవంతమైన వర్కింగ్ క్యాపిటల్ మేనేజ్మెంట్ మరియు వ్యాపారాలలో క్రెడిట్ పరిశుభ్రతపై దృఢమైన దృష్టికి కారణమని తెలిపారు.

దేశీయ పంటల సంరక్షణ వ్యాపారంమూడో త్రైమాసికం- 24లో టాప్లైన్లో 73% అద్భుతమైన వృద్ధి మరియు 30% సెగ్మెంట్ మార్జిన్తో బలమైన మరియు స్థిరమైన ఆర్థిక పనితీరును అందించడం కొనసాగించింది. ఇది ప్రాథమికంగా ఇన్-లైసెన్స్ పోర్ట్ఫోలియోతో పాటు కీ ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్ () కేటగిరీ ఉత్పత్తుల ద్వారా నడపబడుతుంది. ఆహార వ్యాపారాలు కూడా స్థిరమైన మార్జిన్ విస్తరణతో పాటు బ్రాండెడ్ ఉత్పత్తులలో ఆరోగ్యకరమైన వాల్యూమ్ వృద్ధిని అందించాయి. డెయిరీ వ్యాపారం బలమైన పునరుద్ధరణ మార్గంలో కొనసాగింది మరియు మూడో త్రైమాసికం - 24లో సెగ్మెంట్ మార్జిన్లో గణనీయమైన మెరుగుదల సాధించింది. ఇది ప్రాథమికంగా కార్యాచరణ సామర్థ్యాలు, తక్కువ సేకరణ ఖర్చులు మరియు విలువ ఆధారిత ఉత్పత్తుల యొక్క పెరుగుతున్న వాటా ద్వారా నడపబడింది. పౌల్ట్రీ వ్యాపారం మూడో త్రైమాసికంలో సంవత్సరానికి 15% బ్రాండెడ్ ఉత్పత్తులలో వాల్యూమ్ వృద్ధిని కొనసాగించింది, అలాగే మెరుగైన కార్యాచరణ సామర్థ్యాలను కొనసాగించింది. ఏది ఏమైనప్పటికీ, లాభదాయకతను ప్రభావితం చేసిన ప్రత్యక్ష పక్షుల ధరలలో గణనీయమైన తగ్గుదల కారణంగా వాల్యూమ్ పనితీరు ఆఫ్సెట్ చేయబడిందన్నారు.

### సాఫ్ట్‌వేర్ ఉద్యోగులవలె
## చేనేత కళాకారులు కూడా విదేశాలకు వెళ్ళాలి

- మెరుగైన జీవితాన్ని గడపాలి
- పర్యావరణ పరిరక్షణలో చేనేత కళాకారులది ఎనలేని పాత్ర
- పర్యావరణ పరిరక్షణ పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రపంచ దేశాలు చేనేతపై పెట్టుబడులు పెట్టాలి
- ఉద్యోగ అవకాశాలపై త్వరలోనే ప్రధాని నరేంద్ర మోడీకి సమగ్ర నివేదిక
- జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త: యర్రమాద వెంకన్న నేత



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సాఫ్ట్వేర్ ఉద్యోగులవలె చేనేత కళాకారులు కూడా విదేశాలకు వెళ్లి, మెరుగైన జీవితాన్ని గడపాలని జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త యర్రమాద వెంకన్న నేత అన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న ప్రపంచ దేశాలు చేనేత పై పెట్టుబడులు పెట్టాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణలో చేనేత కళాకారులది ఎనలేని పాత్రని ఆయన గుర్తుచేశారు. తమ పిల్లల చదువల పేరుతో హైదరాబాద్ వంటి నగరాల్లో చేనేత మగ్గాలు పెట్టిన చేనేత కళాకారులు భవిష్యత్తులో విదేశాలలో తమ పిల్లలతో వెళ్ళి అక్కడ సైతం చేనేత పరిశ్రమను ప్రారంభించే సమయం దగ్గరలోనే ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా చేనేత పరిశ్రమల స్థాపన జరగనుందని వెంకన్న నేత ఆశాభావం వ్యక్తంచేశారు. చేనేత కళాకారుల ఉద్యోగ అవకాశాలపై త్వరలోనే ప్రధాని నరేంద్ర మోడీ కి సమగ్ర నివేదిక అందజేయనున్నట్లు వెంకన్న నేత తెలిపారు. హరిత వస్త్ర విప్లవంలో భారత్ విశ్వగురువు అయ్యే రోజులు దగ్గరలోనే వున్నాయని ఆయన అన్నారు.

# ఏపిలోనూ ఉజాస్ మెన్‌స్ట్రువల్ హెల్త్ ఎక్స్‌ప్రెస్

శ్రీమతి అద్వైతేషా బిర్లా నేతృత్వంలో, ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ మద్దతుతో ప్రారంభించిన ఒక సంచలనాత్మక కార్యక్రమం, ఉజాస్ మెన్‌స్ట్రువల్ హెల్త్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాని పరివర్తనాత్మక కార్యక్రమాలను ప్రారంభించింది. మహారాష్ట్ర, గోవా, కర్ణాటక, కేరళ మరియు తమిళనాడు రాష్ట్రాలలో చెరగని ముద్ర వేసిన ఈ విశిష్ట కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లో ఋతుక్రమ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ద్వారా సరికొత్త మార్పును తెస్తుంది. ఈకార్యక్రమంఇప్పటికే హైదరాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, విశాఖపట్నం, జ్ఞానపురం, దుర్గాపురం, ఆరిలోవ, విజయనగరం మరియు శ్రీకాకుళం తదితర ప్రాంతాలలో శక్తివంతమైన అవగాహన వర్క్‌షాప్‌లను నిర్వహించటంతో పాటుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచితంగా శానిటరీ న్యాప్‌కిన్‌లను పంపిణీ చేసింది. 'ఉజాస్ మెన్‌స్ట్రువల్ హెల్త్ ఎక్స్‌ప్రెస్' భారతదేశంలో 25 రాష్ట్రాలు మరియు 107 నగరాలలోని 25,0000 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరాన్ని చేరుకోవాలనే లక్ష్యం కలిగి ఉంది. ఉజాస్ వ్యవస్థాపకులు శ్రీమతి అద్వైతేషా బిర్లా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఈ వ్యాన్ ప్రయాణిస్తున్నప్పుడు, స్థానిక సమాజంతో కనెక్ట్ అవ్వడం, మూస పద్ధతులను సవాలు చేయడం మరియు విజ్ఞానం, అవగాహన ఉన్న సమాజాన్ని పెంపొందించే మా లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లడం పట్ల మేము ఆసక్తిగా ఉన్నాము. మా లక్ష్యం సమాజం దృష్టికోణం మార్చటం మరియు ఋతు ఆరోగ్యం కోసం చేసే ప్రచారాన్ని విప్లవాత్మకంగా మార్చటం. ఉజాస్ మెన్స్ట్రువల్ హెల్త్ ఎక్స్‌ప్రెస్ సాధికారత మరియు మార్పుకు చిహ్నం అని అన్నారు.




# విద్యార్థినిల ఆత్మహత్యలు బాధాకరం

### టీపీసీసీ మహిళ విభాగమ అధ్యక్షురాలు సునీత రావు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి గురుకుల పాఠశాలలో టెన్త్ క్లాస్ విద్యార్థినీలు సూసైడ్ చేసుకో చాలా బాధాకరం, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు గారు మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు వైష్ణవి, భవ్య మరణ వార్త విని చాలా దిగ్భ్రాంతికి గురి కావడం జరిగింది , కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు కుటుంబాలకు తెలియజేస్తున్నాము, బాలికలు తొందరపాటు ఎలాంటి అగత్యాలకు పాల్పడకూడదు, ఏమన్నా సమస్య ఉంటే తల్లిదండ్రులకు చెప్పుకోవాలి తల్లిదండ్రులు మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకో చదువులకు పంపిస్తే సమస్య వచ్చినప్పుడు మీ రు ఎదుర్కోవాలి కానీ తల్లిదండ్రులకు మనస్థాపాన్ని కలిగించకూడదు ఏది ఏమైనా చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని సునీత రావు తెలియజేశారు, కార్యక్రమంలో వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గారు, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రెసిడెంట్ నీలం పద్మ హనుమకొండ జిల్లా ప్రెసిడెంట్ సరళ వరంగల్ జిల్లా పార్వతమ్మ, జనగాం ప్రెసిడెంట్ ఇందిర, శ్రీదేవి అరదిత స్వప్న సుగుణ స్రవంతితదితరులుపాల్గొన్నారు.

## 17 నుండి బిజెపి సమావేశాలు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ సమావేశాలు రాష్ట్రంలో 17 నియోజకవర్గాల్లో ఆదివారం ప్రారంభమవుతున్నాయి. ఈ సమావేశాలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి తో పాటు కేంద్ర నాయకులు పాల్గొంటున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి తెలిపారు. 4 ఫిబ్రవరి 2024న కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో అదేవిధంగా మెదక్ పార్లమెంటు నియోజకవర్గం స్థాయి వేరువేరుగా జరిగే సమావేశాలకు రేవు జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం తేదీ 5 ఫిబ్రవరి 2024న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ తరుణ్ ఛుగ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొంటారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) చంద్రశేఖర్ తివారి నేడు ఆదిలాబాద్ మరియు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సమావేశాలలో పాల్గొంటారని తెలిపారు. 6 ఫిబ్రవరి 2024న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక సాంస్కృతిక రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి గారు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో పాల్గొంటారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. 6 ఫిబ్రవరి 2024న బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో పాల్గొంటారు. 4 ఫిబ్రవరి 2024న సాయంత్రం జరిగే మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి పార్లమెంటు సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారు పాల్గొంటారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమారి బంగారు శృతి పాల్గొంటారనీ, 5 ఫిబ్రవరి 2024న నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం, ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన) శ్రీ చంద్రశేఖర్ తివారి పాల్గొంటారు.



# కాంగ్రెస్ తలదించుకోవాలి

- పవిత్ర స్థలాల ప్రాముఖ్యతను గుర్తించడంలో విఫలమైన నాటి ప్రభుత్వాలు
- గతాన్ని విస్మరించిన ఏ దేశం పురోగతి సాధించలేదు
- రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ఠ ఆహ్వానాన్ని తిరస్కరిస్తారా?
- కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డ ప్రధాని మోడీ
- అసోంలో మొత్తం రూ.11,600 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గువహటి: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దీర్ఘకాలంపాటు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు భారత్లోని పవిత్ర స్థలాల ప్రాముఖ్యతను గుర్తించడంలో విఫలమయ్యాయని అర్థం చేసుకోలేదని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలతో విరుచుకుపడ్డారు. వారి నెలకొల్పిన సంస్కృతి గురించి వారే సిగ్గుతో తలదించుకునే ధోరణిని నెలకొల్పారని అన్నారు. అయోధ్యలో ఇటీవల జరిగిన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ఆహ్వానాన్ని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ తోసివృచ్చడంతో బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దేశ సనాతన సంస్కృతిని వారు అవమానిస్తున్నారని కాషాయ నేతలు కాంగ్రెస్ అగ్రనేతల తీరును ఎండగట్టారు. అసోం లో మొత్తం రూ.11,600 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం శంకుస్థాపన చేశారు. గౌహతి ఖానాపరాలోని వెటర్నరీ కళాశాల మైదానంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సందర్భంగా ప్రసంగించారు.



ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో అసోం, ఈశాన్య రాష్ట్రాలకు మిగిలిన ప్రపంచంతో మెరుగైన అనుసంధానం నెలకొంటుందని అన్నారు. ఈ ప్రాజెక్టులు పర్యాటక రంగంలో ఉద్యోగావకాశాలను పెంచుతాయని వెల్లడించారు. మా కామాఖ్య యాక్సెస్ కారిడార్ పూర్తయితే ఈశాన్య ప్రాంత టూరిజానికి ముఖద్వారంగా మారుతుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ అసోం సహా మిగిలిన ఈశాన్య ప్రాంతాలు, ఆగ్నేయాసియా దేశాలతో కనెక్టివిటీని పెంచుతాయని ప్రధాని అన్నారు. ఇవి పర్యాటక రంగంలో మరింత ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి, క్రీడా ప్రతిభను పెంచుతాయని చెప్పారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో వైద్య విద్య, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరుస్తాయని మోదీ పేర్కొన్నారు.

అంతకు ముందు రెండు రోజుల పర్యటన నిమిత్తం ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గౌహతి చేరుకోగా.. గవర్నర్ గులాబ్ చంద్ కటారియా, సీఎం హిమంత బిశ్వ శర్మ ప్రధాని మోదీకి స్వాగతం పలికారు. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర కోర్ కమిటీతో మోదీ సమావేశమై పార్టీ విషయాలపై చర్చించారు. మరోవైపు మోదీ అసోం పర్యటనకు ముందు రాష్ట్రంలో పౌరసత్వ సవరణ చట్టం అమలుకు వ్యతిరేకంగా నిరసనలు జరిగాయి. సీఏఏకు వ్యతిరేకంగా కో ఆర్డినేషన్ కమిటీ శనివారం మధ్యాహ్నం గౌహతిలోని లఖిధర్ బోరా ఖేత్రాలో ప్రదర్శన నిర్వహించింది. ప్రముఖ హాజరైన వారిలో సాహిత్య అకాడమీ నుంచి అవార్డు గెలుచుకున్న రచయిత హిరేన్ గోహైన్, వివిధ రంగాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇతర ప్రముఖ పౌరులు కూడా ఉన్నారు.



## నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ కన్నుమూత..

విండ్హోక్: నమీబియా అధ్యక్షుడు హేజ్ గింగోబ్ (82) కన్నుమూశారు. క్యాన్సర్తో బాధపడుతున్న ఆయన.. ఆదివారం ఉదయం దేశ రాజధాని విండ్హోక్లోని లేడీ పోహంబా ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచినట్లు అధ్యక్ష కార్యాలయం ప్రకటనలో తెలిపింది. ఆయనకు ఇటీవలే క్యాన్సర్ నిర్ధరణ కాగా.. చికిత్స కోసం అమెరికా వెళ్తారని వార్తలు వచ్చాయి. అంతలోనే ఆయన మరణ వార్త దేశ ప్రజలను విషాదంలోకి నెట్టింది. 2015లో అధ్యక్షుడిగా ఎన్నికైన గింగోబ్ దీర్ఘకాలంపాటు దేశాన్ని పాలించారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని, తదుపరి కార్యాచరణపై కేబినెట్ భేటీ అనంతరం ప్రకటన చేస్తామని తాత్కాలిక అధ్యక్షుడు అంగోలో ముంబా తెలిపారు. నవంబరులో దేశంలో అధ్యక్ష, పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.

## బీరయ్య యాదవ్కు మెదక్ ఎంపి టికెట్ ఇవ్వాలి

- బీఆర్ఎస్ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం
- బీసీలంతా ఏకమై బీరయ్య యాదవ్ను గెలిపించుకుంటామని హామీ
- ప్రసార మాధ్యమాల్లో వైరల్ అవుతున్న బీరయ్య యాదవ్ అనుకూల పవనాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీరయ్య యాదవ్ ను మెదక్ పార్లమెంటరీ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ కేటాయించాలని కోరుతూ డిమాండ్ పెరుగుతుంది. సోషల్ మీడియా మాధ్యమాల వేదికగా జరుగుతున్న ప్రచారంలో భాగంగా మనం ఎంతో మందిని ఫేస్ బుక్ వేదిక ద్వారా సపోర్ట్ చేశాం మరి కొంతమందికి ఆర్థిక సహాయం కూడా చేస్తున్నారు. మన ఫేస్బుక్ మిత్రుడు బీరయ్య యాదయ్య గారు 40 సంవత్సరాలు సుదీర్ఘ విద్యార్థి సామాజిక రాజకీయ నేపథ్య అనుభవం ఉన్న వ్యక్తి. కెసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమం స్టార్ట్ చేసినప్పటి నుంచి అప్పటి టిఆర్ఎస్కి నేటి టిఆర్ఎస్ కి అనుబంధంగా కొనసాగుతున్నారు. కారంచేడు ఉద్యమంలో, చుండూరు ఉద్యమంలో మండల కమిషన్ బిసి ఉద్యమంలో ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాల మీద సుదీర్ఘ పోరాటం చేశారు. పందుల 89 లో కానిషిరాం గారు ఉమ్మ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆయన అనుసరించిన వారిలో ఇతని ప్రథమలు. కొన్ని కారణాల వల్ల బిఎస్పి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాజకీయ అధికారం సాధించలేకపోవడంతో కాన్షిరం తో పనిచేసిన అనేకమంది నాయకులు వివిధ పార్టీలలో చేరి ఉన్నత పదవులు అలంకరించారు. మన బీర యాదవ్ గారు కూడా సాంకేతికంగా బీసీ యాదవ కులానికి చెందినవారైనప్పటికీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తెలంగాణ ఉద్యమానికి ఎంతో కృషి చేశారు. మనందరికీ తెలిసిందే ఎంత పోరాట నేపథ్యం ఉన్నప్పటికీ వివిధ పార్టీలలో టిక్కెట్ ఇచ్చే విధానం గుర్తించే విధానం ఒక్కొక్క రకంగా ఉంటుంది.

కొందరికి అవకాశాలు వస్తే కొందరికి రావు. ప్రస్తుతం యాదవ్ మెదక్ పార్లమెంట్ ఎంపీగా టిఆర్ఎస్ పార్టీ నుంచి టిక్కెట్ ఆశిస్తున్నారు. ఈ మేరకు అతని ప్రయత్నాలను తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పరీక్ష నుంచే ప్రారంభించారు. అందులో భాగంగా మెదక్ పార్లమెంట్ లో ఉన్న అన్ని అసెంబ్లీ మండలంలో తన నెట్వర్క్ ను అభిమానులను విస్తరించుకుంటూనే మరోపక్క తెరాస అధినాయకుడు కెసిఆర్ తో సఖ్యతగా ఉంటూ టికెట్ పొందే ప్రయత్నం తీవ్రంగా చేస్తున్నారు. ఇలాంటి సామాజిక ఆదర్శభావాలున్న వ్యక్తిని మనందరం కూడా కులాలకు మతాలకు అతీతంగా మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇవాళ సోషల్ మీడియా అంటే ఫిఫ్త్ ఎస్టేట్ గా దేశం భావిస్తున్నది. ఈ క్రమంలో బీరయ్య యాదవ్ కి నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను. బీర యాదాలంటే అపారంబు ఉన్న వ్యక్తులు పార్లమెంట్లో ఉండాల్సిన అవసరం ఉందని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఈ క్రమంలోనే అతనికి మద్దతుగా ఫేస్బుక్ ద్వారా మిమ్మల్ని అందరిని అభ్యర్థిస్తున్నాను. ఇతనికి భారత రాష్ట్ర సమితి నుంచి మెదక్ పార్లమెంట్ టికెట్ వచ్చేంతవరకు ఇతను పెట్టే ప్రతి పోస్ట్ ని వందలకొద్దీ షేర్ చేయవలసిన అవసరం ఉందని ద్వారా అధిష్టానం అతని గుర్తిస్తుందని నేను ప్రగాఢంగా నమ్ముతున్నాను. టికెట్ కన్ఫర్మ్ అయిన తర్వాత కూడా మన మద్దతు అతనికి అవసరం అవుతుంది. కాబట్టి మిత్రులకు బహిరంగంగా మనవి చేస్తున్నాను బీరయ్య యాదయ్య కి పార్లమెంట్ టికెట్ వచ్చేంతవరకు ఆ తర్వాత గెలిచేంతవరకు మనం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించాలని మనవి చేస్తున్నానని పలు ప్రసార మాధ్యమాల్లో డిమాండ్ పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వేరే ఎదవ కాకుండా వేరే ఇతర అభ్యర్థికి టికెట్ కేటాయిస్తే అది భారత రాష్ట్ర సమితికి గడ్డుకాలం తప్పదనే చెప్పక తప్పదు.



## మాస్కో భారత దౌత్య కార్యాలయంలో

# పాక్ గూఢచారి అరెస్ట్

- పాక్ గూఢచార్యానికి తన వేగును నియమించుకున్న పాక్
- విదేశాంగ శాఖలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్గా పనిచేస్తున్న సతేందర్ సివాల్ని గుర్తింపు
- మేరఠ్లో అదుపులోకి తీసుకున్న యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్

మాస్కో : భారత్ -రష్యా వ్యూహాత్మక సంబంధాలపై పాక్ నిఘా పెట్టింది. ఏకంగా మాస్కోలోని భారత దౌత్య కార్యాలయంలో ఐఎస్ఐ తన గూఢచారిని నియమించింది. తాజాగా అతడిని యూపీ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ మేరఠ్లో అదుపులోకి తీసుకుంది. నిందితుడిని సతేందర్ సివాల్గా గుర్తించింది. అతడు విదేశాంగ శాఖలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్గా పనిచేస్తున్నాడు. భారత విదేశాంగ శాఖలో ఒక ఐఎస్ఐ ఏజెంట్ చొరబడ్డాడని రహస్య సమాచారం అందడంతో ఏటీఎస్ అప్రమత్తమైంది. అతడు భారత సైన్యానికి సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్ నిఘా సంస్థకు అందజేస్తున్నాడని.. ప్రతిగా డబ్బు తీసుకొంటున్నట్లు పసిగట్టింది. ఈ సమాచారం భారత్కు భారీ ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొన్నారు. సతేందర్ది హాపూర్ జిల్లా షమహిద్దుయూన్పుర్గా గుర్తించారు.

అతడు మాస్కోలోని కార్యాలయంలో 2021 నుంచి ఇండియా బేస్డ్ సెక్యూరిటీ అసిస్టెంట్గా (ఐబీఎస్ఏ)గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. పాక్ గూఢచర్య నెట్వర్క్లో అతడు కీలక వ్యక్తని అధికారులు చెబుతున్నారు. తన హోదాను అడ్డం పెట్టుకుని అతడు ముఖ్య పత్రాలను సంపాదించాడు. వీటిల్లో రక్షణ, విదేశాంగ శాఖ నిర్ణయాలు, సైన్యం రోజువారీ కదలికలు వంటి వివరాలున్నాయి. ఈ క్రమంలో అతడు కొందరు భారత అధికారులకు లంచాలు కూడా ఆశ చూపాడు. ఈ సమాచారాన్ని పాక్లోని ఐఎస్ఐ ప్రతినిధులకు చేర్చాడు. అతడి కదలికలపై నిఘా పెట్టిన తర్వాతే ఏటీఎస్ అధికారులు మేరఠ్లో విచారణకు పిలిపించారు.

అడిగిన ప్రశ్నలకు అతడు సరైన సమాధానాలు ఇవ్వలేదు. చివరికి తాను పాక్కు గూఢచర్యం చేస్తున్నట్లు అంగీకరించాడు

## ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్

- తెలంగాణ రాష్ట్రశాఖ నిర్మాణం
- రాష్ట్రశాఖ కార్యవర్గ ప్రధాన బాధ్యులు నియామకం
- అధ్యక్షులుగా వేముల బాలరాజు
- ప్రధాన కార్యదర్శిగా చోళ రాజేశ్వర్
- కోశాధికారిగా గవ్వల శంకర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనేత బంధువుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. తెలంగాణ రాష్ట్రములో ఒక సంవత్సర కాలంగా క్రియాశీలకంగా పనిచేస్తూ వివిధ సమావేశాలు, ప్రాతినిధ్యాలు చేస్తూ,ఫెడరేషన్ ఆశయాలు,లక్ష్యాలు, భావజాలం,విధి విధానాలపై సంపూర్ణమైన అవగాహన కలిగిన కోర్ కమిటీ సభ్యుల నుండి రాష్ట్ర కార్యవర్గ ముఖ్య బాధ్యులుగా ఎంపికచేయుట ద్వారా ఫెడరేషన్ మరింత బలోపేతమై ఆశయాలు, లక్ష్యాలు సమర్థవంతంగా నెరవేరతాయనే ఉద్దేశ్యంతో కోర్ కమిటీ సభ్యుల నియామాకం ఏర్పడింది. ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా వేముల బాలరాజు (మాజీ ఎంపీపీ బచ్చన్నపేట ఉపాధ్యక్షులు), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చోళ రాజేశ్వర్ (రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ టీఎస్ టాక్స్, అధ్యక్షులు, టీఎస్ దేవాంగ సంక్షేమ సంఘం) రాష్ట్ర కోశాధికారిగా గవ్వల శంకర్ (జాతీయ కమిటీ సభ్యులు ఏఐడబ్ల్యుఎఫ్, ప్రధాన సలహాదారు, టీఎస్ నీలకంఠి సంఘము) వారిని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమాన ప్రాధాన్యతిస్తూ తెలంగాణ రాష్టంలోని అన్ని రాష్ట్ర స్థాయి చేనేతకుల, వృత్తి, ఉద్యమ, ఉద్యోగ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర పూర్తిస్తాయి కార్యవర్గాన్ని ఏర్పాటుచేసే ప్రక్రియను ఏఐడబ్ల్యుఎఫ్ తెలంగాణ స్టేట్ కోర్ కమిటీ ఆధ్వర్యంలో ఒక నెల రోజుల లోపుగా (ఫిబ్రవరి నెలాఖరు లోపుగా) నిర్మాణాత్మకంగానూ, పారదర్శకంగానూ పూర్తిచేసి ఏఐడబ్ల్యుఎఫ్ తెలంగాణ రాష్ట్ర శాఖ అవిర్భవించిన రోజైన మార్చి 5 వ తేదీన తెలంగాణ రాష్ట్ర శాఖ ఆవిర్భావ ప్రథమ వార్షికోత్సవాన్ని మార్చి5, 2024న ఘనంగా నిర్వహించాలనీ, అదే రోజున ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో అంతర్భాగంగా ఏఐడబ్ల్యుఎఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రప్రథమ కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం భాద్యతల స్వీకరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించవలెనని అందరి హర్షద్వానాలతో ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది.ఈ సమావేశంలో వేముల బాలరాజు (ఉపాధ్యక్షులు టి అర్ పి ఎస్, మాజీ ఎంపీపీ, బచ్చన్నపేట) భోగంలక్ష్మయ్య (రిటైర్డ్ జాయింట్ కమిషనర్ టీఎస్ టాక్స్, కోర్ మెంబర్, ఏఐడబ్ల్యూఎస్, టిఎస్), బాసాబత్తిన రాజేశం (చైర్మన్, తెలంగాణ పబ్లిక్ సెక్టార్ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్) గవ్వల శంకర్ (నేషనల్ కమిటీ మెంబర్, ముఖ్య సలహాదారు, టీఎస్ నీలకంఠి సంక్షేమ సంఘం) యినమాల శివరాం ప్రసాద్ (రాష్ట్ర అధ్యక్షులు ఏఐ డబ్ల్యూ ఎఫ్ ఏపీ స్టేట్) వనం శాంతికుమార్ (కన్వీనర్, కోర్ కమిటీ, అధ్యక్షులు, తెలంగాణ చేనేత కార్మిక సంఘం) చోళ రాజేశ్వర్ (రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్, టీఎస్ టాక్స్, కోర్మెంబర్, అధ్యక్షులు, దేవాంగ సంక్షేమసంఘం), గడ్డం వెంకటేశ్వర్లు (కోఆర్డినేటర్ కోర్ కమిటీ, అధ్యక్షులు, శ్రీభక్త మార్కండేయ పద్మశాలి సంఘం), రాపోలు జ్ఞానేశ్వర్, బలుపరి వుల్లయ్య (అధ్యక్షులు, తొగటవీర క్షత్రియ సంఘం) వడ్డేపల్లి పరమేష్ ( కోర్ మెంబర్), పిండికూర ప్రకాష్ (రిటైర్డ్ ప్రిన్సిపల్, కోర్మెంబర్) బి.కృష్ణారావు(కోర్మెంబర్, ఆఫీసర్, బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్), చేనేతకవి రాపోలు జగన్ (జాతీయ అధికార ప్రతినిధి) తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో అభియాన్ కార్యక్రమంతో ప్రజల్లోకి బిజెపి సీనియర్ నేత ఎండేల లక్ష్మీనారాయణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ ప్రజల్లోకి వెళ్ళనుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ అఖిల భారత పార్టీ ప్రజల్లోకి వెళ్తుందన్నారు.'గావ్ ఛలో అభియాన్' కార్యక్రమంలో భాగంగా దేశంలో ఉన్నటువంటి 2,70,000 గ్రామ పంచాయతీలకు, 7లక్షల గ్రామాలకు, అర్బన్ ఆవాసాలకు కూడా తరలివెళ్లాలనేది పార్టీ నిర్ణయించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమం తెలంగాణలో 12,769 గ్రామ పంచాయతీలు, ఆమ్లెట్ విలేజీలకు, 5,564 గ్రామాలకు వెరసీ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి 35వేల పోలింగ్ బూత్ లన్నింటికీ కూడా పార్టీ శ్రేణులు తరలివెళ్ళనున్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుల నుండి అగ్రశేణి నాయకత్వంతో పాటు, సమర్థత ఉన్నటువంటి కార్యకర్తలందరూ కూడా గ్రామాలకు తరలివెళ్లడం జరుగుతుంది. కార్పోరేషన్ లో అయితే డివిజన్ ఒదిలి ఇంకో డివిజన్, గ్రామాల్లో అయితే గ్రామం ఒదిలి మరో గ్రామానికి ప్రవాసీ కార్యకర్తలు వెళ్తారు. 24 గంటల పాటు గ్రామంలో ఉండి, కార్యకర్తలతో ముచ్చటించి, బూత్ ను సమీక్షించి బలోపేతం చేస్తరు. కొన్నిచోట్ల ఉన్న ఖాళీలను బర్తీ చేసి, మిగిలిపోయిన బూత్ కమీటీలను ఏర్పాటు చేస్తరు.

అన్ని సామాజికవర్గాల పెద్దలను, సమాజాన్ని ప్రభావితం చేసే నాయకులను కలుస్తరు. ఆధ్యాత్మిక కేంద్రాల్లో దర్శనం చేసుకుంటరు. అంతేకాకుండా నరేంద్రమోదీ ప్రభుత్వంలో తెలంగాణకు జరిగిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను కలిసి, ఆ గ్రామానికి కేంద్రం ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ పంచాయతీలలో, నగరాల్లో, పట్టణాల్లో ప్రజలకు వివరిస్తరన్నారు. ఈ కార్యక్రమం ఫిబ్రవరి 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు తెలంగాణలో దేశ వ్యాప్తంగా 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు నిర్ణయించడం జరిగింది. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా 17కోట్ల ఓట్లు సాధించింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో 22కోట్ల ఓట్లు సాధించింది. రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి మొత్తం ఓట్లలో 51శాతం ఓట్లు సాధించాలనేదే లక్ష్యం. ప్రతీ బూత్ లో కూడా ఈ లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రతి బూత్ కి వెళ్లే కార్యకర్తలు మొదటి విడతలో 24 గంటలు ఉంటారు. ఇదే నెలలో మరోసారి 12 గంటలు, మార్చిలో 6 గంటలు గ్రామాల్లో ఉంటారు. ఇలా మూడు విడతల్లో ఆ గ్రామాల్లో అనుబంధాన్ని, గ్రామానికి సంబంధించిన రాజకీయ పరిస్థితులతో, అవగాహనతో మార్గదర్శనం చేయడం జరుగుతుందన్నారు.

# చిలీలో కార్చిచ్చు..

- 46 మంది మృతి, వేలాది మందికి గాయాలు
- అధిక ఉష్ణోగ్రతల మూలంగా తలెత్తిన మంటలు
- మంటలతో జనజీవనం అతలాకుతలం



వినా డెల్ మార్: అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో చిలీలో చెలరేగిన కార్చిచ్చు ఆగడం లేదు. ఇప్పటివరకు కనీసం 46 మంది మృతిచెందినట్లు అధ్యక్షుడు బోరిక్ గాబ్రియెల్ శనివారం వెల్లడించారు. వేలాది మంది గాయపడినట్లు తెలిపారు. వీరిలో కొంత మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు చెప్పారు. దాదావు 1,100 ఇళ్లు మంటల్లో కాలిబూడిదైనట్లు తెలిపారు. వాల్పరైజో ప్రాంతంలో మంటలు పెద్ద ఎత్తున చెలరేగుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేశారు. సహాయక చర్యలు చేపడుతున్న వారికి సహకరించాలని బోరిక్ విజ్ఞప్తి చేశారు. మంటలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయని.. వాటిని అదువు చేసేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదని తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, బలమైన గాలులు, స్వల్ప తేమ.. పరిస్థితులను మరింత దయనీయంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ మధ్య, దక్షిణ ప్రాంతాల్లో దాదావు 92 కార్చిచ్చులు చెలరేగినట్లు మంత్రి కరోలినా వెల్లడించారు. మంటల తీవ్రత అధికంగా ఉన్న వాల్పరైజో ప్రాంతం నుంచి ఇప్పటికే వేలాది మందిని వునరావాస కేంద్రాలకు తరలించామన్నారు.


## మల్కాజ్ గిరి ఎంపీ టికెట్ కేటాయిస్తే గెలిచి చూపిస్తా

- ఆరు గ్యారెంటీలే కాంగ్రెస్ గెలుపుకు నాంది
- సర్వ సంఘమాల మేలవింపు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం
- అన్ని వర్గాలను కలుపుకుపోతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న సీఎం రేవంత్ రెడ్డి
- డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే గెలుపొంది పార్టీ అధిష్టానానికి గిఫ్ట్ గా ఇస్తామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చిన్నప్పట నుండి కాంగ్రెస్ పార్టీ అభిమానిగా ఎన్ ఎస్ యు ఐ మొదలైన రాజకీయ ప్రస్థానం యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగుతూ కాంగ్రెస్ పార్టీలో సైతం పని చేశానని తెలిపారు. అన్ని వర్గాలతో మమేకమై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆదరాభిమానాలను చురగున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయగా సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాలను మమేకం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విలువలను కాపాడుతామని ఈ సందర్భంగా డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు.





# కొత్త బడ్జెట్‌కు భట్టి కసరత్తులు

## కేంద్రం తరహాలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్?
## ఇప్పటికే అధికారులకు దశ, దిశా నిర్ధేశం

**లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. తెలంగాణలోనూ అదే తరహాలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే కొత్త బడ్జెట్ కసరత్తు ఊపందుకుంది. ఇప్పటికే వచ్చిన ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ అన్ని శాఖలతో ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించడంతో పాటు రేవంత్ సర్కార్ ప్రాధాన్యతలకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ప్రధానంగా 6 గ్యారెంటీలు, ఎన్నికల హామీల అమలుకు ప్రాధాన్యం ఇవ్వటంతో పాటు ఉద్యోగ నియామకాల అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించే ఆస్కారం కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిర తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అదేరకంగా ఓటాన్ అకౌంట్‌కు వెళ్తారా, లేక పూర్తి బడ్జెట్ ప్రవేశపెడతారా అన్న విషయమై స్పష్టత రావాల్సి ఉంది.**

రానున్న ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళిక తయారీ కసరత్తు ఇప్పటికే ప్రారంభమైంది. 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ కోసం ఆర్థిక శాఖ ఇప్పటికే అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు దాదాపుగా అందినట్లు సమాచారం. కొత్త ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఆయా శాఖలు ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిసింది. శాఖల వారీ ప్రతిపాదనల తయారీలో ఈ అంశాన్ని ప్రధానంగా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. వంద రోజుల్లోనే గ్యారెంటీలను అమలు చేస్తామని రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే ప్రకటించింది.

### భట్టి విక్రమార్క దిశానిర్దేశం

వచ్చే ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర వార్షిక ప్రణాళిక వారం రోజుల్లో వెల్లడి కానుంది. 2024-2025 తెలంగాణ బడ్జెట్‌ను వచ్చే శనివారం ఉభయ సభల్లో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. వార్షిక పద్దుపై రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు ఇప్పటికే దాదాపుగా పూర్తయింది. అన్ని శాఖల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై ఆయా శాఖల మంత్రులు, అధికారులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు. శాఖల వారీ అవసరాలు, ప్రాధాన్యతలు, తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు చేసే విషయమై అధికారులకు భట్టి విక్రమార్క దిశానిర్దేశం చేశారు. . అడ్డగోలు ఖర్చులు, అనవసర వ్యయం, దుబారా లేకుండా చూడాలని సీఎం అధికారులను కోరారు. బడ్జెట్ ప్రతిపాదనలు పూర్తి వాస్తవికంగా ఉండాలని, గొప్పలకు పోవొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అందుకు అనుగుణంగానే ఈ సారి 2024-25 వార్షిక బడ్జెట్ రానుంది. అప్పులు, ప్రత్యేకించి కార్పొరేషన్ల ద్వారా తీసుకునే రుణాల విషయంలో రేవంత్ ప్రభుత్వం విముఖతతో ఉంది. దీంతో తప్పనిసరి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రతిపాదనలు రూపొందించినట్లు చెప్తున్నారు.

### కేంద్ర ప్రాయోజిత పథకాలపై దృష్టి

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రవేశపెట్టినందున రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చే నిధుల విషయంలో స్పష్టత లభించింది. బడ్జెట్ ప్రతిపాదనల తయారీలో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను దృష్టిలో పెట్టుకున్నట్లు సమాచారం. కేంద్రం అమలు చేసే వివిధ పథకాలను దృష్టిలో పెట్టుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటు రూపంలో కొంత మేర నిధులు ఇస్తే, కేంద్రం నుంచి ఎక్కువ మొత్తంలో నిధులు పొందే విషయమై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే అధికారులను ఆదేశించారు. అందుకు అనుగుణంగా అధికారులు కసరత్తు చేసినట్లు తెలిసింది. బడ్జెట్‌కు సంబంధించి తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్థికశాఖ అధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించి పద్దుపై ఓ నిర్ణయానికి రానున్నారు.

### ఆరు గ్యారెంటీల అమలుపైనే దృష్టి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా అన్ని గ్యారెంటీలను అమలు చేస్తామని సర్కార్ చెబుతోంది. దీంతో వాటికి అనుగుణంగా కొత్త బడ్జెట్‌లో నిధుల కేటాయింపు చేయాల్సి ఉంది. ఆ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని నిధులను ప్రతిపాదించినట్లు సమాచారం. అయితే అభయహస్తం గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించింది. రాష్ట్రవ్యాప్తంగా కోటీ పాతిక లక్షలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటి కంప్యూటరీకరణ ప్రక్రియ కూడా పూర్తైంది. వీటన్నింటిని విశ్లేషించి, ఏ గ్యారెంటీకి ఎంత మంది దరఖాస్తు చేశారో గుర్తిస్తారు. ఆ తర్వాత గ్యారెంటీల్లోని పథకాల అమలు మార్గదర్శకాలను ఖరారు చేస్తారు. అనంతరం అర్హులను గుర్తించి పథకాల వారీగా అయ్యే వ్యయాన్ని అంచనా వేస్తారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌లో కేటాయింపులు చేయనున్నారు. ఈక్రమంతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆరు గ్యారెంటీల అమలుపైనే ఎక్కువగా దృష్టి సారించనుంది. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామన్న దానికి అనుగుణంగా నిధులు కేటాయించనున్నారు. వాటితో పాటు ఇతర గ్యారంటీలు, ఉద్యోగ నియామకాలకు నిధులు ప్రతిపాదించనున్నారు.

### 10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ?

మరోవైపు ఆదివారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం ఎన్నికల సందర్భంగా హస్తం పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేయగా, మరో రెండింటి అమలుపై ఈ భేటీలో చర్చించారని సమాచారం. ముఖ్యంగా రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకాల అమలుపై ఇంద్రవెల్లి బహిరంగ సభలో ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంతో వాటి అమలుకు సంబంధించిన మార్గదర్శకాలపై రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపైనా కేబినేట్ చర్చించినట్టు విశ్వసనీయ సమాచారం ఈ నెల 8 నుంచి బడ్జెట్ సమావేశాలను ప్రారంభించనున్నారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 9న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం ఉంటుంది. 10న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశముందని తెలుస్తోంది. 11న ఆదివారం సెలవు. తిరిగి 12 నుంచి బడ్జెట్ సమావేశాలు పునఃప్రారంభమవుతాయి.



### సాగునీటి రంగానికి నిధులు

వచ్చే తెలంగాణ బడ్జెట్‌లో (2024-25) సాగునీటి రంగానికి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించక తప్పని పరిస్థితి. ఈ మేరకు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుంచి తీసుకొన్న రుణాలకు అసలు, వడ్డీ చెల్లించడానికే రూ.16,000 కోట్లు అవసరమని నీటిపారుదల శాఖ ఆర్థికశాఖకు నివేదించనుంది. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తిచేయడానికి, పెండింగ్ బిల్లులు, భూసేకరణ, పునరావాసం ఇలా అన్నింటికీ కలిపి మరో రూ.25,000 కోట్లు అవసరం కానున్నాయి. ఈ సొమ్ములిచ్చినా ఇవ్వకున్నా తీసుకొన్న రుణాలకు అసలు, వడ్డీ చెల్లించేందుకు మాత్రం తప్పనిసరిగా నిధులు కేటాయించాల్సి ఉంది. ఎత్తిపోతల విద్యుత్ బకాయిల బిల్లులకు చెల్లించాలంటే డబ్బులు కావాల్సిందే.తక్కువ నిధులతో ఎక్కువ ఆయకట్టుకు నీరిచ్చే పనులపై దృష్టి : రానున్న ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపులపై సర్కార్ కసరత్తు చేపట్టింది. ఆర్థికశాఖ మంత్రిగా ఉన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులు రెండురోజులుగా శాఖల వారీగా మంత్రులు, అధికారులతో బడ్జెట్ అవసరాలపై చర్చలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సాగునీటి రంగానికి కేటాయించాల్సిన బడ్జెట్‌పై కసరత్తు జరగనుంది. ఈక్రమంలో నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజినీర్ల నుంచి సర్కార్ బడ్జెట్ ప్రతిపాదనలు ఆహ్వానించింది. అన్ని ప్రాజెక్టుల ఇంజినీర్లూ కలిపి సుమారు రూ.50,000 కోట్ల వరకు అవసరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీటిని ఇచ్చే పనులకు ప్రాధాన్యమివ్వాలని ప్రభుత్వం సూచించడంతో, దీనికి తగ్గట్లుగా మార్పులు చేసి మళ్లీ ప్రతిపాదనలు అందజేసినట్లు తెలిసింది.



### వివిధ ప్రాజెక్టుల అవసరాలు ఇవీ

రానున్న బడ్జెట్‌లో పాలమూరు-రంగారెడ్డి, కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలకే రూ.31,800 కోట్లు అవసరమని ప్రతిపాదించినట్లు తెలిసింది. కాళేశ్వరం ఎత్తిపోతల కార్పొరేషన్ ద్వారా ఈ రెండు ప్రాజెక్టులకు తీసుకొన్న రుణాలకు అసలు, వడ్డీ 2024-25వ సంవత్సరంలో చెల్లించడానికే రూ.12,500 కోట్లు కోరినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా బ్యాంకులు, ఆర్‌ఈసీ తదితర సంస్థలన్నీ కలిపి రూ.97,449.16 కోట్ల రుణాన్ని మంజూరు చేయగా, రూ.79,287 కోట్లు తీసుకొని ఖర్చు చేశారు. ఈ మొత్తాన్ని పది సంవత్సరాల్లో చెల్లించాలి. ప్రతినెలా అసలు, వడ్డీ కింద సర్కార్ చెల్లించేలా గ్యారెంటీ ఇచ్చింది. కాబట్టి దీనికి రూ.12,500 కోట్లు అవసరమని కాళేశ్వరం ప్రాజెక్టు అధికారులు ప్రతిపాదించారు. మరోవైపు మంజూరై ఇంకా తీసుకోవాల్సిన రుణానికి ప్రతినెలా మార్జిన్‌మనీ చెల్లించాలని అధికారులు వివరించారు. దీంతోపాటు భూసేకరణ తదితరాలకు రూ.10,000 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు ఇప్పటివరకు పెట్టిన ఖర్చుపోను మరో రూ.20,000 కోట్లకు పైగా వ్యయం చేస్తేనే పూర్తవుతుందని ఈ ప్రాజెక్టు ఇంజినీర్లు ప్రభుత్వానికి తెలిపారు. ఈ నిధులను పూర్తిగా రాష్ట్ర బడ్జెట్ నుంచి వెచ్చించాల్సిందేనని, వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.9,300 కోట్లు కేటాయించాలని వారు కోరారు. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.3,800 కోట్లు కావాలని అన్నారు.

తెలంగాణ వాటర్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా సీతారామ ఎత్తిపోతల, కంతనపల్లి, దేవాదుల, శ్రీరాంసాగర్ వరద కాలువ పథకానికి నీటిపారుదలశాఖ రుణాలు తీసుకొంది. ఈ కార్పొరేషన్ ద్వారా రూ.20,481 కోట్ల రుణం మంజూరైంది. అందులో రూ.17,490 కోట్లు ఖర్చు చేశారు. దీని అసలు, వడ్డీ తిరిగి చెల్లించడానికి రూ.3,212 కోట్లు కావాలి. నాబార్డు నుంచి చెక్‌డ్యాంల నిర్మాణానికి రూ.1,613 కోట్లు రుణం తీసుకొన్నారు. ఇలా మొత్తం నీటిపారుదల శాఖకు రూ.1,17,931 కోట్ల రుణం మంజూరైంది. అందులో రూ.96,778 కోట్లు నీటిపారుదల శాఖ తీసుకొని ఖర్చు చేసింది. ఈ రుణానికి అసలు, వడ్డీ తిరిగి చెల్లించడానికి వచ్చే బడ్జెట్‌లో రూ.16,000 కోట్లు కేటాయించాలి. ప్రాజెక్టుల వారీగా పనులు పూర్తయ్యేందుకు చీఫ్ ఇంజినీర్లంతా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మంచిర్యాల జిల్లాలోని వార్ధా, చెన్నూరు ఎత్తిపోతలకు రూ.650 కోట్లు, ఆదిలాబాద్ జిల్లాలోని మధ్యతరహా ప్రాజెక్టులకు రూ.950 కోట్లు, వనపర్తి జిల్లాలోని ప్రాజెక్టులకు రూ.480 కోట్లు కావాలని అధికారులు అడిగారు. ఈరోజు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సమావేశం తర్వాత సాగునీటి రంగానికి కేటాయింపులు ఎంత అన్నదానిపై మరింత స్పష్టత రానుంది.

– ఎంవిఎస్ సత్య, హైదరాబాద్



# మాయవన్- పవర్ ప్యాక్ షెడ్యూల్




హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ కాంబినేషన్లో వచ్చిన సెన్సేషనల్ హిట్ ప్రాజెక్టడ్/మాయవన్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం రెండవసారి చేతులు కలిపారు. 'మాయవన్' అనే టైటిల్ తో రూపొందుతున్న ఈ సీక్వెల్‌ను ఎకె ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందే ఈ చిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సమర్పిస్తోంది. రాంబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కిషోర్ గరికిపాటి (జికె) ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేమ్ నీల్ నితిన్ ముఖేష్ను కీలక పాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రంలో తన ఫస్ట్ పవర్ ప్యాక్ షెడ్యూల్ను పూర్తి చేసుకున్నారు. సందీప్ కిషన్, నీల్ ఇద్దరూ ఈ సినిమాలో యాక్షన్-ప్యాక్డ్ పాత్రలలో కనిపించడానికి కొత్తగా మేక్ఓవర్ అయ్యారు. మాయావన్లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. పలు ఓటీటీ సిరీస్లలో నటించిన ఆకాంక్ష మాయావన్తో వెండితెర ఎంట్రీ ఇస్తోంది. టాప్-క్లాస్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్తో హై బడ్జెట్తో రూపొందనున్న ఈ చిత్రం, సూపర్విలన్తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా వుండబోతుంది.

# పుడితే తల్లి సంతోష పడాలి, పెరిగితే తండ్రి ఆనందపడాలి, బ్రతికితే సమాజం సంబరపడాలి

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ 2024 ఎన్నికల సందర్భంగా వి. సముద్ర గారి ప్యానెల్ తమ మేనిఫెస్టోతో ముఖ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తమ పానెల్ ఎన్నికైతే టి ఎఫ్ డి ఏ ద్వారా భవిష్యత్తుకు ఏం చేయాలి అనే ప్రణాళికతో ముందుకు వచ్చారు. ఈ సమావేశంలో




దర్శకుడు వి. సముద్ర, మద్దినేని రమేష్, మధుసూదన్ రెడ్డి మరియు కస్తూరి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శకుడు వి. సముద్ర గారు మాట్లాడుతూ : నేను దర్శకుడిగా 18 సినిమాలు చేశాను అందులో 12 హిట్ అయ్యాయి. దాదాపు 170 మంది అసోసియేట్ డైరెక్టర్లు అసిస్టెంట్ డైరెక్టర్లు నా దగ్గర నుంచి ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. టి ఎఫ్ డి ఏ 2024 ఎన్నికలలో ప్రెసిడెంట్ గా పోటీ చేస్తున్నాను. పదవీ కాంక్షతో కాకుండా అందరికీ సేవ చేయాలి మంచి చేయాలి అనే ఆలోచనతో పోటీ చేస్తున్న. పుట్టినప్పుడు తల్లి పెరిగినప్పుడు తండ్రి ఎదిగినప్పుడు సమాజం గర్వపడాలి అనే ఆలోచన ఉండండి. ఈ టి ఎఫ్ డి ఏ ఎన్నికల్లో నన్ను ఓటేసి గెలిపిస్తే ప్రెసిడెంట్ గా నేను చేపట్టిన బాధ్యతల్ని మా మేనిఫెస్టోలో ఉన్న హామీలని కచ్చితంగా నిర్వహిస్తానని మాటిస్తున్నాను అన్నారు.

# గద్దర్ పేరుతో అవార్డులు



ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ కొంతకాలంగా నంది అవార్డులు గురించి ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం తనను చాలా నిరుత్సాహపరిచిందని తెలిపారు. కానీ నంది అవార్డుల పేరును గద్దర్ అవార్డులుగా మార్చడం ఎంతో సముచితమని చెప్పారు. గద్దర్ అవార్డులను త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం ఇస్తామని ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. ఎక్కడ కళాకారులు గౌరవించిబడుతారో ఆ రాజ్యం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. పద్మభూషణ్ అవార్డు వచ్చినప్పుడు ఆనందం పద్మవిభూషణ్ అప్పుడు రాలేదన్నారు. కానీ తోటి కళాకారులు, ప్రముఖులు, అభిమానులు అభినందనలు తెలిపినప్పుడు ఎంతో ఉద్వేగానికి గురయ్యానని తెలిపారు. అవార్డు ఇవ్వని ఉత్సాహం, ప్రోత్సాహం మీ కరతాళధ్వనుల ద్వారా లభించిందని.. అది చూసిన తర్వాత ఈ జన్మకు ఇది చాలు అనిపించిందని చిరు భావోద్వేగానికి గురయ్యారు. దుర్భాషలతో రాజకీయాలు దిగజారిపోతున్నాయి.. ఇక రాజకీయాల గురించి మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హుందాగా రాజకీయాలు చేసేవారని కొనియాడారు. దివంగత ప్రధాని వాజ్పేయికు ఉన్నంత హుందాతనం ఆయనలో ఉందన్నారు. కానీ రాజకీయాల్లో రాను రాను దుర్భాషలు, వ్యక్తిగత విమర్శలతో దిగజారపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయాల్లో మార్పు రావాలని వెంకయ్య తనతో చెప్పేవారని.. ఆ మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. కానీ ఆ విమర్శల ధాటికి తట్టుకోలేకపోయానని.. అందుకే దూరంగా వచ్చానని తెలిపారు. దుర్భాషలాడే నేతలకు ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. **ఆ ఉద్దేశంతోనే బ్లడ్ బ్యాంకులు ఏర్పాటుచేశా..** థియేటర్ల దగ్గర కటౌట్లు, బ్యానర్లకు పాలాభిషేకాలు అంటూ అభిమానుల శక్తి దుర్వినియోగం కాకూడదనే బ్లడ్ బ్యాంకులు ఏర్పాటు చేశానని ఆయన చెప్పుకొచ్చారు.

# అయ్యో పాపం సారూ అంటున్న సుధీర్



ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ... (గోట్) అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్గా నటిస్తున్న ఈ చిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం హైదరాబాద్లో ఈ చిత్రం చిత్రీకరణ జరువుకుంటోంది. కాగా ఈచిత్రం నుంచి అయ్యో పాపం సారూ.. అనే ఓ బ్యూటిఫుల్ లిరికల్ వీడియోను శనివారం విడుదల చేసింది చిత్రయూనిట్. సురేష్ బనిశెట్టి సాహిత్యం సమకూర్చిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు. హీరో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై చిత్రీకరించిన ఈ పాట వినసొంపైన బాణీలతో, క్యాచీ పదాలతో అందర్ని ఆకట్టుకునే విధంగా వుంది. నిర్మాత మాట్లాడుతూ ప్రస్తుతం హైదరాబాద్లో ఏకధాటిగా చిత్రీకరణ జరుగు తోంది. హీరో సుధీర్, హీరోయిన్ దివ్యభారతిలపై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ ఏపిసోడ్స్ కూడా చిత్రీకరిస్తున్నాం. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడ కుండా చాలా రిచ్గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం. టెక్నికల్గా కూడా చిత్రం ఉన్నత స్థాయి లో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్లో ఈ చిత్రం మైల్స్టోన్గా నిలుస్తుంది అన్నారు.

## 10న థియేట్రికల్ రిలీజ్‌కు ట్రూ లవర్



మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా ట్రూ లవర్. ఈ సినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్ పీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్న ప్రేమ కథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి టీమ్ ప్రొడక్షన్ పై స్టార్ డైరెక్టర్ మారుతి, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ ప్రెజెంటర్స్ గా వ్యవహరిస్తున్నారు. రీసెంట్ గా ట్రూ లవర్ సినిమా నుంచి రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఈ సినిమాను ఈ నెల 10వ తేదీన గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకువస్తున్నారు. ఈ సినిమాకు కోలీవుడ్ ఫిలిం సర్కిల్స్ లో పాజిటివ్ టాక్ వస్తోంది. స్పెషల్ షో ద్వారా ఈ సినిమా చూసిన వారంతా రీసెంట్ టైమ్స్‌లో ఇలాంటి మంచి లవ్ స్టోరీ రాలేదని చెబుతున్నారు. తెలుగు ఆడియెన్స్ లోనూ ట్రూ లవర్ సినిమా చూడాలనే బజ్ క్రియేట్ అవుతోంది.



# గ్రాఫిక్స్ పర్వంలో మంచు లక్ష్మి ఆదిపర్వం

రావుల వెంకటేశ్వర్ రావు సమర్పణలో అన్వికా ఆర్ట్స్ మరియు ఎ. వన్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్త నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న చిత్రం ఆదిపర్వం. మంచులక్ష్మి ప్రధాన పాత్రలో ఐదు భాషల్లో నిర్మాణం జరువుకుంటున్న ఈ చిత్రానికి దర్శకుడు సంజీవ్ మేగోటి. ఈ చిత్రం 1974 నుంచి 1992 మధ్య జరిగే పీరియాడిక్ డ్రామా అని ఈ చిత్రం గ్రాఫిక్స్ వర్క్ చాలా హైలైట్ గా నిలుస్తుందని అమ్మోరు, అరుంధతి చిత్రాల మాదిరిగా హై టెన్షన్ యాక్షన్ ఫిలింగా దక్షిణ భారతదేశంలోని అన్ని భాషలతోపాటు హిందీలో కూడా సిద్ధం అవుతోందని, ఇటీవల విడుదలయి సంచలన విజయాన్ని సొంతం చేసుకున్న హనుమాన్ చిత్రం లాగే ఈ సినిమా కూడా అద్భుతమైన సక్సెస్ సాధిస్తుందని నాగలాపురం నాగమ్మగా మంచులక్ష్మి నటవిశ్వరూపం చూడవచ్చని దర్శకుడు సంజీవ్ మేగోటి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ చిత్రంలో మంచులక్ష్మి పాత్ర చాలా గొప్పగా ఉంటుందని మంచులక్ష్మితోపాటు ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, వెంకట్ కిరణ్, సత్యప్రకాష్, సుహాసిని, హ్యారీజోష్, సమ్మెట తదితరులు నటీనటులు తమతమ పాత్రల్లో విజృంభించారు అని అన్నారు.

## మస్త్ షేడ్స్ ఉన్నాయా రా పాట

తన కామెడి సీన్స్‌తో ప్రేక్షకుల్ని ఎంతగానో అలరిస్తున్నాడు అభినవ్ గోమటం. తనకంటూ కామెడి పరంగా ఒక యునిక్ బేస్‌ని ఈ నగరానికి ఏమైంది సినిమా ద్వారా క్రియేట్ చేసుకున్నాడు, ఆ తరువాత మీకు మాత్రం చెప్తాను సినిమాలో కూడా తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్నాడు, లో రిలీజ్ అయిన సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లో కూడా తన సత్తాను చాటుకున్నాడు.. ప్రస్తుతం మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా అనే రొమాంటిక్ కామెడీ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు హీరోగా రానున్నాడు, ఈ చిత్రంలోని మొదటి పాట ఈరోజు రిలీజ్ అయింది.. హాలో అమ్మాయి అనే ఈ పాటలో మెలడీతో పాటు సాహిత్యం కూడా అద్భుతంగా ఉంది. ఈ పాటకు కిట్టు విస్సా ప్రగడ లిరిక్స్ రాశారు.. టి సంజీవ్ అద్భుత మైన మ్యూజిక్ ని అందించారు, సిడ్ శ్రీరామ్ గానంతో ఈ పాటకే అందం వచ్చిందని చెప్పొచ్చు. ఈ చిత్రం మొత్తం హీరో తన ప్రేయసి చుట్టు తిరు గుతూ తన ప్రేమ తాలూకా భావాన్ని వ్యక్తపరుస్తూ ఉంటాడు, హీరోయిన్ పాత్రలో వైశాలి రాజ్ నటించారు, ఈ సాంగ్లో అభినవ గోమటం వైశాలి రాజ్ ఇద్దరు ఫీల్ గుడ్ రొమాన్స్ ని పండించారు.కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పైన వచ్చిన ఈ చిత్రాన్ని తిరుపతిరావు డైరెక్షన్ చేయగా భవాని కాసుల, అరీం రెడ్డి అండ్ ప్రశాంతి వి ప్రొడ్యూస్ చేశారు.




# దివికేగిన సినీ వినీలాకాశ తారలు

సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లు.. మోడల్స్ ఇలా ఎవరైనా సరే అమ్మాయిలకి లైఫ్టైమ్ చాలా తక్కువగా ఉంటుంది. ఈ మధ్య కాలంలో అది మరీ బాగా పెరిగిపోయింది. ఒక రెండు సినిమాలు హిట్ అయితే చాలు ఆ సీజన్లో ఉండే సినిమాలన్నిటిలో ఆ హీరోయిన్నే బుక్ చేసుకుంటారు. మళ్ళీ అతి కొద్ది కాలంలోనే ఆ హీరోయిన్ కనిపించకుండా పోతుంది. ఇక ఇదిలా ఉంటే మరి కొంత మంది హీరోయిన్లు అప్పుడప్పుడే ఫేమస్ అయి ఇక ముందు ముందు కెరియర్ ఇంకా బావుండబోతుంది అనే సరికి వారు ఏకంగా ఈ లోకంలోనే లేకుండానే పోతున్నారు. వారి ఆకస్మిక మరణాలతో ఫ్యాన్స్ గుండెలు బరువెక్కిపోతున్నాయి.




బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు సౌత్ సినీ ప్రేక్షకులకు సుపరిచితురాలు అయిన పూనమ్ పాండే మృతి చాలా మందికి షాకింగ్ గా చెప్పుకోవచ్చు. నిన్న మొన్నటి వరకు సోషల్ మీడియా ద్వారా సందడి చేసి హఠాత్తుగా మృతి చెందిన పూనమ్ పాండే మృతిని ఆమె ఫ్యాన్స్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఇక ఆమె ఫ్యాన్స్కి ఒక విధమైన షాక్ ఇచ్చింది. ఆమె చనిపోలేదు అంటూ షాక్. 32 ఏళ్ల వయసుకే నిండు నూరేళ్లు నిండిన పూనమ్ పాండే ఇండస్ట్రీ లో తనదైన ముద్ర వేసేందుకు ప్రయత్నించింది. హీరోయిన్ గా పెద్దగా గుర్తింపు రాకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా మంచి పాపులారిటీని సొంతం చేసుకోవడంతో పాటు, ఎన్నో రకాలుగా ఆమె వార్తల్లో నిలిచేది. చాలా చిన్న వయసులో మృతి చెందిన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. బాలీవుడ్ తో పాటు సౌత్ లో కూడా చిన్న వయసులో మృతి చెందిన వారు పలువురు ఉన్నారు. తెలుగు సినిమా ఇండస్ట్రీ ఎప్పటికి గుర్తుంచుకునే హీరోయిన్లు ఉన్నారు.





సౌందర్య. ఆమెని నేటి సావిత్రి అని కూడా పిలిచేవారు. ఆమె 32 ఏళ్ల వయసులో మృతి చెందిన విషయం తెల్సిందే. దాదావు దశాబ్ద కాలం పాటు చిత్ర శ్రమలో స్టార్ హీరోయిన్ గా హవాని నడిపించింది. సౌందర్య తెలుగు అమ్మాయి కాకపోయినప్పటికీ చీర కట్టులో తెలుగింటి ఆడపడుచుల ప్రతి ఒక్కరి మనసు దోచేసింది. లేడీ ఓరియంటెడ్ సినిమాల దగ్గర నుంచి గ్లామర్ పాత్రల వరకు ప్రతి పాత్రలో కూడా దర్శక నిర్మాతలకు నెంబర్ వన్ హీరోయిన్ గా మారిపోయింది. అయితే సౌందర్య ను తన తండ్రి డాక్టర్ చేయాలని ఎంతగానో కలగన్నాడు. కానీ సౌందర్య జాతకం ప్రకారం సినీ నటి అవుతుందని ఉందట. ఇక నిజంగానే సౌందర్య సినీనటిగా మారిపోయింది. 1972లో కర్ణాటకలో పుట్టిన సౌందర్య ఒక సాంప్రదాయ కుటుంబంలో పుట్టి పెరిగింది. సౌందర్య అసలు పేరు సౌమ్య సత్యనారాయణ. పవిత్ర బంధం, ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు, భలే బుల్లోడు సహా ఎన్నో ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ సినిమాలలో నటించి ప్రత్యేకమైన గుర్తింపుని సంపాదించుకుంది. సౌందర్య తొలి సినిమా పారితోషకం 25 వేల రూపాయలు. అడ్వాన్స్ గా దర్శకుడు త్రివురనేని చిట్టి 5000 రూపాయల చెక్కును సౌందర్య తండ్రికి ఇవ్వగానే ఆయన ఇవ్వాలా మీరు రేపటి అగ్ర హీరోయిన్ కు అడ్వాన్స్ ఇచ్చారు అన్నారట. ఇది నా కూతురు మీద ప్రేమతో అనే మాట కాదు, నా కూతురి జాతకం అలా ఉంది. 12 ఏళ్ళు నా కూతురు ఇండియాలోని అగ్ర హీరోలు అందరితోనూ నటిస్తుంది. ఆ తర్వాత ఇండస్ట్రీలో ఉండదు అంటూ తొలి సినిమా అడ్వాన్స్ తీసుకున్న రోజే సత్యనారాయణ అన్నారట. ఆయన అలా అనగానే 12 ఏళ్ల తర్వాత మ్యారేజ్ చేసుకొని ఆమె సినిమాలకు స్వస్తి చెప్పేస్తుందేమో అనుకున్నారట చిట్టి. ఆయన ఎందుకు అన్నారో తెలియదు కానీ కచ్చితంగా 12 ఏళ్ల తర్వాత సౌందర్య కనుమరుగయింది.



దివ్యభారతి... ఇక చిన్న వయసులోనే స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకున్న దివ్య భారతి కేవలం 19 ఏళ్ల వయసులో మృతి చెందింది. దివ్యభారతి.. ఆ కాలంలో సినీ ఇండస్ట్రీలో ట్రెండింగ్ హీరోయిన్. అతిపిన్న వయసులోనే అసాధారణ గుర్తింపు పొంది స్టార్ హీరోయిన్ అనిపించుకుంది. సరిగ్గా మూడు దశాబ్దాల క్రితం జరిగిన ఆమె మరణం నేటికీ మిస్టరీనే! అంత స్టార్ హీరోయిన్ అనుమానాస్పదంగా మృతి చెంది ఏళ్లు గడిచినప్పటికీ.. ముంబై పోలీసులు మాత్రం ఈ కేసులో ఎలాంటి ఆధారాలూ సంపాదించలేకపోయారు. ఇంతకీ ఆ రోజు ఏం జరిగింది ? ఎందుకు దివ్యభారతి మృతి కేసు ఓ అంతుచిక్కని మిస్టరీగా మిగిలిపోయింది ? ఆమె మనకు దూరమై మూడు దశాబ్దాలు పూర్తి కావస్తున్నా.. ఇంకా ఆమె జ్ఞాపకాలు పదిలంగానే మిగిలిపోయాయి.



ఆర్తిఅగర్వాల్... ఇక టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకుని కొన్నాళ్లు టాప్ హీరోయిన్ గా నిలిచిన ఆర్తి అగర్వాల్ కూడా కేవలం 31 ఏళ్ల వయసులోనే మృతి చెందినది. ఆర్తి అగర్వాల్ తెలుగు తెరకు ఎంతో సుపరిచితురాలు.. వెంకటేష్ నటించిన నువ్వు నాకు నచ్చావ్ అనే సినిమా ద్వారా తెలుగు తెరకు పరిచయమైన ఆమె ఆ తర్వాత ఎన్నో విజయవంతమైన చిత్రాలలో నటించి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మంచి ఫాంలో ఉన్నప్పుడు మరణించడం బాధాకరం అని చెప్పవచ్చు.

పవన్ - త్రివిక్రమ్ కాంబో.. నిర్మాత క్లారిటీ ఇచ్చేశాడు ఇంకా తెలుగు హీరోయిన్ ప్రత్యూష 20 ఏళ్ల వయసులో, భార్గవి 23 ఏళ్ల వయసులో, సిల్క్ స్మిత 35 ఏళ్ల వయసులో జయలక్ష్మి అలియాస్ సుప్రిత 22 ఏళ్ల వయసులో, జియా ఖాన్ 25 ఏళ్ల వయసులో మృతి చెందారు. ఈ హీరోయిన్స్ చిన్న వయసులో మృతి చెందినా కూడా ఎప్పటికి వారి అభిమానుల మనసులో స్థానం కలిగి ఉంటారు.

## సినీనటి పూనమ్ పాండే డెత్ డ్రామా

పూనం పాండే చనిపోయినట్లు గురువారం సాయంత్రం నెట్లో వార్త చూశాను. ఆమె మహా నటి కాదు. ఒక పోర్న్ స్టార్. పోర్న్ స్టార్స్ కూడా వికృత వ్యవస్థకి పుట్టిన సాంస్కృతిక శిశువులే. ఎదుగుదల సమయంలో వ్యవస్థ తమకి ఆఫర్ చేసిన సంస్కృతిని స్వీకరించిన వారే.వ్యక్తిగతంగా తప్పు పట్టడానికి వాళ్లేం దోపిడీదారులు కారు. అందుకే 32 ఏళ్ల వయసులో గర్భాశయ కేన్సర్ తో ఒక పోర్న్ స్టార్ చనిపోయినా అది బాధాకరమే.2011 క్రికెట్ వరల్డ్ కప్ సందర్భంగా భారత్ కప్ గెలిస్తే న్యూడ్ షో చేస్తానని ప్రకటించడం ద్వారా ఆమె వెలుగులోకి వచ్చింది. ఆమెలో కెరీర్లో పైకి రావడానికి అవసరమైన సెన్సేషనలిజం,దూకుడూ పుష్కలంగా వున్నాయి. తన భర్త శాం షూట్ చేస్తుండగా పోర్న్ వీడియోస్ చేసింది.ఐతే అతను తనని హింసిస్తున్నాడని కేసు పెట్టి,అతన్ని దూరంగా వుంచి, తన స్వంత టీం ఏర్పాటు చేసుకొని వీడియోస్ చేసేది. ఆమె గురువారం ఉదయం సెర్వికల్ కేన్సర్ తో మరణించిందన్న వార్త ఎప్పుడో మధ్యాహ్నం వచ్చింది.ఈ వార్త ఆమె ఇన్స్టాగ్రాం ఖాతాలో ఆమె టీం వారు ప్రకటించారట. నిజానికి సెర్వికల్ కేన్సర్ చాలా సుదీర్ఘమైన ప్రాసెస్ వున్న ప్రమాదకర ప్రాణాంతక వ్యాధి.ఆమె నాలుగు రోజుల క్రితం వరకు కూడా హుషారుగానే కనిపించిందట.ఆమె ఏ హాస్పిటల్లో మరణించిందీ ఇప్పటి వరకు తెలియదు. ఆమె బాడీని ఎవరూ చూడలేదు.ఒక్క ఇన్స్టాగ్రాం ప్రకటన తప్ప వేరే ఆధారం లేదు.



**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**